సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 174

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | ఆదివారం 21 జూన్ 2026

Published from Hyderabad, Vijayawada.

## యోగా ఫర్ హెల్తీ ఏజింగ్

- నేడు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగా వేడుకలకు ముస్తాబైన కోల్‌కతా
- ప్రధాని మోదీ నేతృత్వంలో నిర్వహణ
- పరేడ్ గ్రౌండ్ యోగాలో పాల్గొన్న ప్రముఖులు



న్యూఢిల్లీ,జూన్20(సాక్ష్యం): భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు కోల్‌కతా ముస్తాబైంది. జూన్ 21న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరిగే ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం వహించనున్నారు. "యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహిస్తున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ

మిగతా 5 లో..



## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

**రూ. 2,000 చొప్పున 18,880 కోట్లు జమ**

**హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

కోల్‌కతా,జూన్20(సాక్ష్యం): పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం

మిగతా 2 లో..



## మూసీ నిర్వాసితులకు ముందు న్యాయం చేయండి

**ప్రభుత్వానికి బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్**

హైదరాబాద్,జూన్20(సాక్ష్యం): మూసీ పునరుద్ధరణకు భాజపా వ్యతిరేకం కాదని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బాధితులకు న్యాయం చేశాక, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాండ్

మిగతా 2 లో..



## బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు

హైదరాబాద్,జూన్ 20(సాక్ష్యం): కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు న్యాయస్థానంలో ఉపశమనం లభించింది. ఓ యువతిపై లైంగిక దాడి కేసులో అరెస్టై చంచల్‌గూడ జైల్లో రిమాండ్‌లో ఉన్న భగీరథ్‌కు మల్కాజ్‌గిరి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత కొన్ని రోజులుగా భగీరథ్ జైలు జీవితం అనుభవిస్తున్నాడు. తాజాగా ఇంజనీరింగ్ పరీక్షల

మిగతా 2 లో..

# యావత్ ప్రపంచానికి ఇరాన్ షాక్..

# మళ్లీ హర్మూజ్ మూసివేత

- శాంతి ఒప్పందం వేళ మళ్లీ పీటముడి
- ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయెల్
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతర దాడులు
- హర్మూజ్ మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన
- మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరిక
- నమ్మకద్రోహం చేశాయని ఆగ్రహం!
- మళ్లీ చమురు, గ్యాస్ కొరత తప్పదా!

**అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరడంతో ప్రపంచ మొత్తం ఊపిరి పీల్చుకుంది. అయితే, ఈ ఆనందం ఎన్ని రోజులు ఉంటుందోననే అనుమానాలను నిజం చేస్తూ.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. దీంతో ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. మళ్లీ హర్మూజ్ జలసంధిని మూసివేసింది. ఇది కేవలం మొదటి అడుగు మాత్రమేనని, ఆగకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాత్రం మూసివేత గురించి తమకు సమాచారం లేదన్నారు.**



టెహ్రాన్,జూన్20(సాక్ష్యం): అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో పరిస్థితులు కుదుటపడుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతరం భీకర దాడులు చేస్తుండటాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన కారణంగా తాజాగా హర్మూజ్ మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది తమ ప్రతిస్పందనలో మొదటి అడుగు అని, దురాక్రమణ ఇలాగే కొనసాగితే మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సంయుక్త సైనిక విభాగ కేంద్రమైన ఖతమ్-అల్ అన్బియా ప్రకటించినట్లు అక్కడి అధికారిక మీడియా పేర్కొంది.
నౌకలు జలసంధి వైపు రావద్దని.. అలా వస్తే వాటి భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఎఖీఉఅ) స్పష్టం చేసింది. ఏదైనా ఒప్పందం అమలు దశలోకి వచ్చినప్పుడు మాత్రమే అన్ని విషయాలు

మిగతా 2 లో..

## నేడు నీట్ రీ-ఎగ్జామినేషన్

**హాజరుకానున్న 22.79 లక్షల మంది విద్యార్థులు**

**భారీ భద్రత మధ్య పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు**



న్యూఢిల్లీ,జూన్20(సాక్ష్యం): గత మే 3న జరిగిన పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో రద్దయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం (నేడు) ప్రపంచవ్యాప్తంగా నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ 2026 రీ-ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తోంది. పెన్-అండ్-పేపర్

మిగతా 5 లో..

## నీట్ అడ్మిట్ కార్డుల్లో లోపాలు

**మహారాష్ట్ర విద్యార్థికి అరబ్ ఎమిరేట్స్ సెంటర్**

**ఖంగుతిన ఎటిఎకు సమాచారం ఇచ్చిన విద్యార్థి**

**పొరపాటును సవరించి, కొత్త కేంద్రం అలాట్‌కు హామీ**

న్యూఢిల్లీ,జూన్20(సాక్ష్యం): నీట్ రీ-ఎగ్జామ్‌కు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జారీ చేసిన అడ్మిట్ కార్డులో లోపాలు బయటపడ్డాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఓ అభ్యర్థికి.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుధాబీలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్పందించిన ఎన్‌టీఏ.. సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపింది పరీక్షకు ఒకరోజు ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నీట్ రీటెస్టుకు

మిగతా 5 లో..

# జోక్యం చేసుకోండి

మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

22,23 తేదీల్లో ఢిల్లీలోనే ఉంటానన్న సిఎం

వెంటనే కలసి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం అవసరం

కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సీఎం రేవంత్

కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని వినతి

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరో అడుగు

సానుకూలంగా స్పందిస్తే రవాణా కష్టాలకు చెక్



హైదరాబాద్,జూన్20(సాక్ష్యం): హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఎల్ అండి టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి

మిగతా 2 లో..

# ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

**రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని**

**ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ**

**అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన**



భువనేశ్వర్,జూన్20(సాక్ష్యం): ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును

మిగతా 2 లో..

## నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

**కోటిన్నర నగదు స్వాధీనం**

**రెండున్నర కిలోల బంగారు ఆభరణాలు**



హైదరాబాద్,జూన్20(సాక్ష్యం): ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి లాకర్లలో భారీగా నగదు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. దాదాపు కోటిన్నర నగదుతో పాటు, రెండున్నర కిలోల బంగారు అభరణాలను లాకర్లలో అధికారులు గుర్తించారు. నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు

మిగతా 2 లో..

# ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం

ఓట్లు తొలగిస్తారన్న అపోహ సరికాదు

చనిపోయిన, అడ్రస్ మారిన వారి ఓట్లు తొలగింపు

ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ




హైదరాబాద్,జూన్20(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక ప్రక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్ అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 5 లో..

## పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

**27లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు**

**పాడి రైతులకు బకాయిల చెల్లింపులు**

**లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ**

**డిప్యూటీ సీం భట్టి విక్రమార్క వెల్లడి**

హైదరాబాద్,జూన్20(సాక్ష్యం): రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి

మిగతా 5 లో..

# సంపాదకీయం

## సంపూర్ణ ఆరోగ్య ప్రక్రియ యోగా..!

మన రుషులు అందించకినే అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా. ఆధునిక కాలంలో మనమంతా చేస్తున్న కసరత్తులకు పూర్వమే రుషులు యోగా ద్వారా మన శరీరాన్ని అదుపులో పెట్టుకోవడమెలాగో ఆచరించి చూపారు. వేల ఏళ్లుగా ఈ యోగా అన్నది ఆనాటి దినచర్యలో భాగం. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నిరూపితం అయ్యింది. ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీకృతంగా ఉన్న ఆద్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి యోగా పరమౌషధం. యోగా చేసేవారిలో ధృఢత్వం, మానసిక ప్రశాంతతను గమనించవచ్చు. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్చేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయాయములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగా భ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి పక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని ప్రయోగాత్మకంగా యోగా నిరూపించింది. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. ప్రధాని మోడీ చొరనవతో ఐక్యరాజ్య సమితి జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి అంగీకరిం చింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా 21న అంతర్జాతీయ యోగా జరుపుకుంటున్నాం. ఇది భారతీయులకు గర్వకారణంగా చెప్పుకోవాలి. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. దీంతో అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపడానికి నిశ్చయించారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. మన యోగా గురించి వేల ఏళ్ల క్రితం ఆచారంలో ఉన్నట్లు పురాణాలు, ఇతిహాసాల్లో ఉంది. ఈశ్వరుడు తపస్సు చేస్తున్నప్పుడు పద్మాసనంలో ధ్యానయోగంలో ఉన్నట్లు పురాణాలలో వర్ణించబడి ఉంది. లక్ష్మీదేవి ఎప్పుడు పద్మాసినియే, మహా విష్ణువు నిద్రను యోగనిద్రగా వర్ణించబడింది. తాపసులు తమ తపసును పద్మాసనంలోనే చేసినట్లు పురాణ వర్ణన. ఇంకా లెక్కకు మిక్కిలి ఉదాహరణలు హిందూ సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. బుద్ధ సంప్రదాయంలో, జైన సంప్రదాయం లోను, సన్యాస శిక్షణలోను యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాల ఆధారంగా యోగా వారి నాగరికతలో భాగంగా విశ్వసిస్తున్నారు. 11 వ శతాబ్దమున ఘూరఖ్స్ నాద్ శిశ్యుడగు స్వామి స్వాత్వారామ ముని హఠయోగం అను యొగ శాస్త్ర గ్రంథం వ్రాసి యున్నారు. ఇందులో ఆసనములను, ప్రాణాయామ పద్ధతులను, బంధములను, ముద్రలను, క్రియలను సవిస్తారముగ వ్రాసి యున్నారు. అనేక వేల ఆసనములలో 84 ఆసనములను ముఖ్యమైనవిగా చెప్పబడినవి. ముఖ్యముగ ధ్యానమునకు కావలసిన సుఖాసనము, సిద్దాసనము, అర్ధ పద్మాసనము, పద్మాసనములు ముఖ్యమని చెప్ప బడింది. ఇదె విధముగ పాతంజలి యొగ శాస్త్రమున – స్థిరసుఖ మాసనమ్– అని ఆసనము నకు నిర్వచనము ఉంది. ప్రాణాయామ సాధనలో – సూర్య భేదన, ఉజ్జాయి, శీతలి, సీత్కారి, భస్త్రిక, భ్రామరి, ప్లావని, మూర్ఛ – ఇతి అష్ట కుంభకాని వంటి 8 ప్రాణాయమములు చెప్ప బడెను. జాలంధర బంధము, మూల బంధము, ఉడ్యాన బంధము – ఈ మూడు బంధములు ముఖ్యమని చెప్పబడెను. ముద్రలలో మహాముద్ర, మహాబంధ, మహాభేధ – ముఖ్య మగు ముద్రలుగ చెప్ప బడెను. శరీరమునకు బహిర్ అంతర్ శుచి చాల అవసరముగ ఈ హఠయొగమున ప్రధాన అంశముగ చెప్పబడింది.–ధవుతి, నేతి, వస్తి, నౌలి, త్రటకం, తధా కఫాల భాతి ఏతాని షట్ కర్మాణి – అని వివరణగలదు.. అంటే యోగాలో ఏయే ఆసనం వేస్తే..ఏయే అవయవం బాగా పనిచేస్తుందన్న విషయం దాగివుంది. అందుకే శరీరాన్ని మన అదుపులో ఉంచుకుని శారీరక, మానసిక ప్రశాంతతను పొంతేందుకు చేసే విధానమే యోగ. యోగతో ఆరోగ్యం మన స్వాధీనంలో ఉంటుంది. శ్వాస ప్రక్రియ వలన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే మన జఠరం బాగా పనిచేసి అవయవాలు పనిచేయ దానికి దోహదపడుతుంది. ఇలాంటి యోగను ఏటా అంతర్జాతీయంగా జరుపుకోవాలన్న నిర్ణయం వల్ల ఇప్పుడు ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను గుర్తించారు. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఆరోగ్యం మన అదుపులో ఉంటుంది. శరీరం అదుపులో ఉంటుంది. దీనిని ప్రతి ఒక్కరూ భాగం చేసుకుంటే జీవితం సుఖమయంగా సాగగలదు.

# యావత్ ప్రపంచానికి ఇరాన్ షాక్..

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తాయని పేర్కొంది. ఇదే సమయంలో, మధ్యంతర ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు స్విట్జర్లాండ్‌కు తమ బృందం వెళు న్నట్లు ఇరాన్ వెల్లడించింది. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా త్వరలోనే స్విస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. సాంకేతిక అంశాలపై రెండు దేశాలు చర్చలు జరిపేందుకు శుక్రవారమే అక్కడకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ.. అది వాయిదా పడిన విషయం తెలిసిందే. సైనిక హెచ్చరికల తర్వాత ఇరాన్ తన దౌత్య వ్యూహాన్ని కూడా మార్చింది. గత శుక్రవారమే జరగాల్సి ఉండి రద్దయిన స్విట్జర్లాండ్లో శాంతి చర్చల కోసం తమ ప్రతినిధి బృందం బయలుదేరినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ పర్యటన కేవలం అమెరికాను నిలదీయడానికేనని ఇరాన్ స్పష్టం చేసింది. లెబనాన్‌లో యుద్ధం ఆపడం సహా కీలక హామీలను అమెరికా నెరవేరిస్తేనే తుది ఒప్పందంపై చర్చలు ముందుకు సాగుతాయని తెలిపింది. ఈ అవగాహన ఒప్పందంలో ఏ ఒక్క నిబంధన ఉల్లంఘించినా, మొత్తం శాంతి ప్రక్రియే ప్రమాదంలో పడుతుందని ఇరాన్ హెచ్చరించింది. వాస్తవానికి అమెరికా– ఇరాన్ ఒప్పందంలో ఇటు ఇజ్రాయెల్ గానీ, అటు హెజ్‌బొల్లా గానీ భాగస్వాములు కావు. తాము హెజ్‌బొల్లాను పూర్తిగా నిర్మూలించే వరకు దక్షిణ లెబనాన్ నుంచి సైన్యాన్ని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. అటు హెజ్‌బొల్లా కూడా తాము కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్ దాడులు చేస్తే ప్రతిఘటించి తీరుతామని ప్రకటించింది. ఈ దాడుల వల్ల స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఇరాన్, ఖతార్ దౌత్యవేత్తల మధ్య జరగాల్సిన ఉన్నత స్థాయి చర్చలు మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తున్నాయి.

అసలు ఇరాన్ ఎందుకీ నిర్ణయం తీసుకుంది? అనే ప్రశ్నకు చాలా ఆన్సర్లు ఉన్నాయి. ఇరాన్ నౌకలు హోర్ముజ్ దాటి వెళ్లకుండా అమెరికా.. నావల్ బ్లాకేడ్ విధించింది. దాన్ని ఎత్తివేయకుండా అలాగే ఉంచింది. ఇరాన్ ఇటీవల ఈ శాంతి ఒప్పందం కారణంగా.. హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేసినా.. అమెరికా మాత్రం నావల్ బ్లాకేడ్ కొనసాగించింది. ఇది ఇరాన్‌కి ఆగ్రహం తెప్పించింది. అంతేకాదు.. ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు సందర్భంగా.. ఇరాన్‌ని తీసిపారేశారు ట్రంప్. అసలు తమ మధ్య శాంతి ఒప్పందమే కుదరలేదనీ, అది వట్టి డ్రాఫ్ట్ మాత్రమే ననీ.. ఇరాన్ ఏమాత్రం తోకజాడించినా.. తీవ్ర దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ మాటలు.. మంటలు రేపాయి. ఇరాన్‌కి మంట పుట్టించాయి. ఫలితమే ఈ నిర్ణయంఇజ్రాయెల్ కూడా కారణమే. సరిహద్దుల్లో ఉన్న లెబనాన్‌లో ఉంటున్న హెజ్బుల్లా తీవ్ర వాదులపై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండటం.. అలాగే.. లెబనాన్ సరిహద్దుల్లోని, లెబనాన్ భూభాగంపై ఇజ్రాయెల్ సైన్యం మోహరించడం వంటి అంశాలు ఇరాన్‌కి తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తమకు సపోర్టుగా ఉన్న హెజ్బొల్లాని ఇజ్రాయెల్ టార్గెట్ చేస్తుండటం ఇరాన్‌కి అస్సలు నచ్చట్లేదు. ఇది దశాబ్దాలుగా ఉన్న వైరం. కాబట్టి.. ఈ మంట మండుతూనే ఉంటుంది. ఇజ్రాయెల్ తీరు కూడా ఇరాన్‌కి ఆగ్రహం తెప్పింది. ఓ దశలో ట్రంప్ కూడా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా నెతన్యాహూ వెనక్కి తగ్గలేదు. దాంతో ఇరాన్ శాంతి ఒప్పందం నుంచి తప్పుకొని.. హోర్ముజ్ జలసంధిని మూసేసింది.

మరోవైపు "హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నాం" అని ప్రకటించింది. ఎందుకు అంటే.. అమెరికా.. శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించింది అని చెప్పింది. ఈ కారణంగా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కి రావాల్సిన నౌకలు వచ్చే పరిస్థితి లేకుండా పోయినట్లే. కాబట్టి.. మన దేశంలో చమురు, గ్యాస్ కొరత అలాగే ఉంటుంది. కాబట్టి.. మనం మళ్లీ అప్రమత్తం అవ్వాలి. అమెరికాకి షాక్ ఇవ్వాలంటే.. కిల్లర్ స్విచ్ ఎక్కడుందో ఇరాన్‌కి తెలుసు. అదే హోర్ముజ్ జలసంధి. దాన్ని మూసివేస్తే.. ప్రపంచ దేశాలకు చమురు, గ్యాస్ సప్లై తగ్గిపోతుంది. దాంతో ప్రపంచ దేశాలు.. "మీ వల్లే ఈ పరిస్థితి" అని అమెరికాపై ఫైర్ అవ్వగలవు. అందుకే ఇరాన్ వ్యూహాత్మకంగా ఈ జలసంధిపై తమ పట్టును కొనసాగిస్తోంది. ఇటీవల రెండు దేశాల మధ్యా శాంతి ఒప్పందం కుదురుతుంది.. జూన్ 19న అధికారికంగా సంతకాలు పెడతారు అనుకుంటే.. అది జరగలేదు. దాంతో ఇరాన్.. తప్పంతా అమెరికాదే అని ఆరోపించి.. జలసంధిని మూసేసింది. ఇప్పుడు ఇండియాకి రావాల్సిన దాదాపు 30కి పైగా నౌకలు.. వచ్చే పరిస్థితి లేనట్లే. అవి ఎప్పటికి వస్తాయో తెలియదు.ఇరాన్ పాలకులు ఈ నిర్ణయం తీసుకోవడానికి తెరవెనక ఇరాన్ విప్లవ గార్డ్స్ నావికా దళం ఉందని తెలుస్తోంది. ఇరాన్ యుద్ధం మొదలయ్యాక.. చాలా కీలక నిర్ణయాల్ని తీసుకుంటోంది. ఈ దళం ఎక్కువగా.. హోర్ముజ్ జలసంధికి ఒడ్డున ఉన్న ఇరాన్ భూభాగంపై ఉంటుంది. అలాగే అక్కడి దీవులపై కూడా ఉంటుంది. వీరు అటుగా వచ్చే నౌకల్ని కంట్రోల్ చేస్తారు. ఎవరైనా తెగించి ముందుకు వెళ్తే.. క్షిపణి దాడి చేస్తారు. దాంతో వందల కోట్ల విలువైన నౌక మునిగిపోయే పరిస్థితి వస్తుంది. అందుకే.. హోర్ముజ్ జలసంధి దగ్గర చెప్పిందే వేదం. వారిని అడ్డుకోవడం అమెరికా వల్ల కూడా కావట్లేదు. హోర్ముజ్ మూసేయడమంటే.. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు, గ్యాస్ సప్లై తగ్గిపోవడమే. ఈ కారణంగా మళ్లీ ప్రపంచ చమురు ధరలు పెరుగుతాయి. అలాగే భారత్‌కి చమురు సప్లై సరిగా ఉండదు. దీంతో దేశంలో డిమాండ్, సప్లై సమస్యలు తలెత్తుతాయి. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగినా ఆశ్చర్యం అక్కర్లేదు. అలాగే ఈసారి



ఇళ్లలో వాడే వంటగ్యాస్ ధరలు పెంచినా ఆశ్చర్యం అక్కర్లేదు. ఏమైనా జరగొచ్చు. మనం అన్నింటికీ ప్రిపేర్ అయి ఉండాలి. ఆల్రెడీ చిల్లులు పడిన జేబులకు మరిన్ని చిల్లులు పడే ప్రమాదం పొంచి ఉంది. అందువల్ల మన ఇళ్లలో గ్యాస్, బళ్లలో పెట్రోల్‌ని జాగ్రత్తగా వాడుకోవాలి. లేదంటే మన ఖర్చులు మరింత పెరిగిపోగలవు. ఇరాన్, అమెరికా పోరు వల్ల మన ఇండియా చిక్కుల్లో పడుతోంది. మన తెలుగు వారంతా ఖర్చుల భారాన్ని మోస్తున్నారు. సామాన్య, మధ్య తరగతి, పేద వారికి ఈ యుద్ధం ఒక శాపంలా మారింది. మనపై బాంబులు పడకపోయినా.. ఆర్థిక బాంబులు వరుసగా పడుతూనే ఉన్నాయి. నిత్యవసరాలు, అత్యవసరాల ధరలు బాగా పెరిగాయి. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. సరిగ్గా శాంతి ఒప్పందం కుదిరే సమయంలో.. ట్రంప్ చెప్పిన మాటలు, కఠిన చేతలు.. కొంపముంచాయి. ఇక ఇప్పట్లో ఇరాన్ వెనక్కి తగ్గే అవకాశాలు తక్కువే. మరి ట్రంప్ ఏం చేస్తారు? మళ్లీ దాడులు చేస్తారా? అనేది కూడా ప్రశ్నే. ఈ అంశాలన్ని ముందుంది సమస్యల కాలం అని హెచ్చరిస్తున్నాయి. జాగ్రత్త పడటమే మనం చేయగలిగేది. ప్రతీ రూపాయినీ కాపాడుకుందాం.

# జోక్యం చేసుకోండి



మొదటిపేజీ తరువాయి..

లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకీ సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలపై త్వరితగతిన పరిష్కారం లభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని సీఎం కోరారు. హైదరాబాద్ వంటి మహానగరంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం చాలా ముఖ్యం అని ఆయన అభిప్రాయపడ్డారు.తన షెడ్యూల్ గురించి వివరిస్తూ.. జూన్ 22, 23 తేదీల్లో తాను అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీలో ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసే బాధ్యతను కిషన్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రతిపాదిత సమావేశంలో తాను ఉట్టి చేతులతో రావడం లేదని, అత్యంత కీలకమైన పత్రాలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రో టేకోవర్‌కు సంబంధించిన సమగ్ర పత్రాలు, ఐఆర్ఎఫ్‌సి (×=ఖీజ)తో కుదుర్చుకోనున్న రుణ ఒప్పందాల వివరాలు, అలాగే అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మెట్రో తదుపరి దశ ప్రతిపాదనల ప్రతులను కూడా తన వెంట తీసుకువస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఈ తాజా లేఖ ద్వారా తెలియజేశారు. కాబట్టి, సానుకూలంగా స్పందించి వెంటనే రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమాచారాన్ని తనకు ముందస్తుగా తెలియజేయాలని కిషన్ రెడ్డిని సీఎం కోరారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తే హైదరాబాద్ ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదిత సమావేశంలో తాను ఉట్టి చేతులతో రావడం లేదని, అత్యంత కీలకమైన పత్రాలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రో టేకోవర్‌కు సంబంధించిన సమగ్ర పత్రాలు, ఐఆర్ఎఫ్‌సి తో కుదుర్చుకోనున్న రుణ ఒప్పందాల వివరాలు, అలాగే అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మెట్రో తదుపరి దశ ప్రతిపాదనల ప్రతులను కూడా తన వెంట తీసుకువస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఈ తాజా లేఖ ద్వారా తెలియజేశారు. కాబట్టి, సానుకూలంగా స్పందించి వెంటనే రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమాచారాన్ని తనకు ముందస్తుగా తెలియజేయాలని కిషన్ రెడ్డిని సీఎం కోరారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తే హైదరాబాద్ ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉంది.

# ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు



మొదటిపేజీ తరువాయి..

పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్వా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపద రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# ఖతార్ పాలకుల ఔదార్యం

### ట్రంప్‌కు 747 జంబో జెట్ గిఫ్ట్
### ఆవిష్కరించిన అమెరికా అధ్యక్షుడు

వాషింగ్టన్,జూన్20(సాక్ష్యం): ఖతార్ పాలకులు తనకు గిఫ్ట్‌గా ఇచ్చిన 747 జంబో జెట్ విమానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు. ఇకనుంచి ట్రంప్ కొంతకాలం పాటు ఇందులోనే ప్రయాణాలు చేయనున్నారు. ఈ విమానాన్ని ఆయన 'ఎగిరే వైట్‌హౌస్'గా అభివర్ణించారు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో శుక్రవారం ఈ విమానం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇది ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన విమానం అని ట్రంప్ పేర్కొన్నారు. ఇందులోని ఇంటీరియర్ డిజైన్, ఇంజిన్ల నాణ్యత అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్ కంటే వేగంగా.. ఎక్కువ దూరం ప్రయాణిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖతార్ పాలకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జులై 4న జరగనున్న అమెరికా 250వ స్వాతంత్య వేడుకల్లో నిర్వహించే విమానాల ప్రదర్శనల్లో ఈ విమానం కూడా పాల్గొనే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. కాగా.. విమానం లోపల లెదర్ సీట్లు, గోల్డ్ షేడ్స్‌తో కూడిన లేత గోధుమ రంగు గోడలు ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు 747–200బి ఎయిర్‌ఫోర్స్ వన్ హోదాలో అమెరికా అధ్యక్షుడికి అధికారిక విమానంగా ఇది వ్యవహరించింది. జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ నుంచి ట్రంప్ వరకు ప్రతి అధ్యక్షుడికి ఈ పాత విమానమే సేవలందించింది.



అధునాతన విమానం కాకపోయినా సౌకర్యవంతంగా ఉండేదని అమెరికా ప్రొటోకాల్ చీఫ్ మోనికా క్రౌలీ తెలిపారు. ప్రస్తుతం దీని ప్రస్థానం ముగిసింది. యూఎస్ వైమానిక దళం ఆర్డర్ చేసిన రెండు కొత్త బోయింగ్–747 విమానాలు అందేవరకు.. ఖతార్ నుంచి గిఫ్ట్‌గా వచ్చిన ఈ విమానాన్నే ట్రంప్ ప్రయాణాలకు వినియోగించనున్నారు.

## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

మొదటిపేజీ తరువాయి..

రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం– కిసాన్నిధులు విడుదలయ్యాయి.

పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరింది. కేంద్రప్రభుత్వం 2019లో పీఎం–కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో మీ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు. ఇ–కేవైసీ చేయని వారికి నిధులు జమ కావు. కాబట్టి అదే పోర్టల్‌లో ఇ–కేవైసీ ఆప్షన్ ఎంచుకుని ఆధార్ నంబర్, ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చు.

## మూసీ నిర్వాసితులకు ముందు న్యాయం చేయండి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఫణికుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణి స్కామ్ బయటపడుతుందనే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. వర్గపోరు కారణంగానే ప్రాంతీయ పార్టీలు చీలిపోతున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని స్కూళ్లలోనే పుస్తకాలు, యూనిఫాంలు ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలు లేని బడులు లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల దుస్థితి ఎలా ఉందో రేవంత్‌రెడ్డి చూడాలి. ప్రైవేటు పాఠశాలలు ఎందుకు పెరుగుతున్నాయి? కేంద్రీయ విద్యాలయాలకు ఉన్న ఆదరణ ప్రభుత్వ బడులకు ఎందుకు లేదు? బ్జడెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి. ఉస్మానియా వర్సిటీకి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామన్నారు. కానీ.. వర్సిటీల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. టీచర్లు, ప్రొఫెసర్లు హక్కుల గురించి మాట్లాడితే సస్పెండ్ చేస్తున్నారని ఆరోపించారు.



## బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో న్యాయవాదులు మధ్యంతర బెయిల్ కోరారు. వాదనల విన్న కోర్టు నెల 26 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇదిలా ఉండగా.. గత నెలలో భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. కొన్ని రోజులుగా అజ్ఞాతంలో ఉన్న భగీరథ్ మే 17న ఎట్టకేలకు పోలీసులకు లొంగిపోయాడు. ఇక, నిందితుడిని పేట్‌బషీరాబాద్ పోలీసులు గతంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. మేడ్చల్ మేజిస్ట్రేట్ అతడికి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. అంతకుముందు రెండు గంటలకుపైగా సిట్ అధికారులు అతడిని విచారించారు. అప్పటి నుంచి నెల రోజులకు పైగా జైలు జీవితం గడిపిన భగీరథ్ తాజాగా బెయిల్‌పై బయటకు రానున్నాడు.

## నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

మొదటిపేజీ తరువాయి..

లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు నిరాకరించడంతో న్యాయస్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ పక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది. ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఏసీబీ అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## రిపోర్టర్ ఎర్రం సతీష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



భూపాలపల్లి జూన్ 20 (సాక్ష్యం): భూపాలపల్లి రూరల్ మండలం పెద్దాపూర్ గ్రామంలో నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ నాన్న ఎర్రం సమ్మయ్య అనారోగ్యం కారణంగా మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా నిత్య కళ్యాణం

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వీకెండ్ సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో





భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణ కట్ట, పుష్కరిణి,కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి, ప్రభుత్వ విప్

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న పంచాయతీ రాజ్ గ్రామాభివృద్ధి మంత్రి ధనసరి సీతక్క, ఆలేరు






ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు సాంప్రదాయ బద్దంగా. పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ ముఖ మంటపంలో వేద పండితులు అర్చకులు వేద ఆశీర్వచనం చేసి మంత్రికి ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి స్వామివారి లడ్డు ప్రసాదం స్వామివారి చిత్రపటాన్ని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు డిఇఓ నవీన్ కుమార్ లడ్డు ప్రసాదం అందజేశారు.

## కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ జూన్ 20, (సాక్ష్యం): కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో శనివారం మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకు



న్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ వంగవేటి రామారావు, రామాలయం వైస్ చైర్మన్ అన్నెం నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కన్నారెడ్డి, యర్రవరం గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్: యాదగిరిగుట్ట పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్లు గృహప్ర



వేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేద కుటుంబానికి రూ.5 లక్షలు లభించాలంటే చాలా కష్టంగా ఉన్న రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం చేసుకునే పేదలకు రూ.5లక్షలను ఇస్తుందన్నారు.

పేదల కలలను ఇందిరమ్మ పథకం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యా, వైద్యంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే విద్యాలయాలను బాగు చేయడంతో పాటు విద్యార్థులకు మంచి యూనిఫామ్, బోజనం, బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న బోజనం వంటి పథకాలను తీసుకువచ్చామన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలని, ప్రయివేట్ పాఠశాలల్లోకి వెళ్లి అప్పుల పాలు కావొద్దని

సూచించారు. రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులే అధిక మార్కులు సాధించారని,



ములుగు లాంటి మారుమూల ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చినట్లు గుర్తి చేశారు. ప్రభుత్వ విద్యాలయాలను

బలోపేతం చేయాలని, పేదలకు ఆర్థిక భారం తగ్గించాల న్నారు. రాష్ట్రంలో అత్యధికంగా మహిళ భవనాలు



ప్రారంభించుకున్నది ఆలేరు నియోజకవర్గంలోనే అన్నారు. రాష్ట్రంలో త్వరగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం, ఆలేరు పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, గుట్ట మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ జూన్ 20,( సాక్ష్యం) కోదాడలో గుడిబండ రోడ్డు నందు బేతేలు గాస్పెల్ చర్చి ఆవరణలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కొరకు ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. రెవరెండ్ డాక్టర్ కే.శ్రా





వణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో , ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ పట్టణ అధ్యక్షులు రెవరెండ్ పాస్టర్ సైమన్, బ్రదర్. రామారావు, సెక్రెటరీ కోర్నలి, కోదాడ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రమేశ్ , వర్కింగ్ చైర్మన్ పాస్టర్ శ్రీనివాసగౌడ, చీఫ్ కోర్డినేటర్ పాస్టర్. రూఫాస్ నాయాక్ . బిషప్, శామ్యూల్ యూత్ నియోజక వర్గ ప్రెసిడెంట్. పాస్టర్ సురేష్ , ట్రెజరర్ పాస్టర్. పాల్ చారీ మరియు వివిధ మండలాల అధ్యక్షులు, కోదాడ, పాస్టర్ ఏసుబాబు, నడిగూడెం పాస్టర్ గబ్రీల్ , చిలుకూరు, పాస్టర్ అబ్రాహాము, కోదాడ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, జోసెఫ్ రాజు , సెక్రెటరీ ఆమోసు జాన్వాల్, స్టీఫెన్ పాల్, సంతోష్ పాల్, కిషోర్, ఎనొష్ తదితరులు పాల్గొన్నారు

## కోదాడలో ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ జూన్ 20, (సాక్ష్యం) రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్







కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ బస్టాండ్ ఎదురుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ముదిరాజ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాష బోయిన భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని పేర్కొన్నారు. సాగునీటి రంగంలో మార్పులు తీసుకురావడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ కారుడు రాయపూడి వెంకటనారాయణ, బద్దం భద్రారెడ్డి, హనుమంతరావు, పంది తిరుపయ్య, చీదెళ్ల హనుమంతరావు, కోటిరెడ్డి, బరపటి కోటేశ్వరరావు, రామారావు, నర్సింహారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ కు అదనపు సివిల్ కోర్టు మంజూరు

### జీవో 44 జారీ చేసిన ప్రభుత్వం
### హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు కక్షిదారులు
### న్యాయవాదుల పోరాటం ఫలించింది: తాడూరి రమేష్

చౌటుప్పల్ జూన్ 20 (సాక్ష్యం): చౌటుప్పల్ జూరిడిక్షన్ లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రభుత్వం మంజూరు చేసింది. శనివారం జీవో నెంబర్ 44 తో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం చౌటుప్పల్ కు అదనపు సివిల్ కోర్టు మంజూరు చేయడం పట్ల





బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తాడూరి పరమేష్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా అదనపు సివిల్ కోర్టు కోసం పోరాడుతున్నారు. ఎట్టకేలకు న్యాయవాదుల పోరాటం ఫలించింది. న్యాయవాదులతో పాటు కక్షిదారులకు కూడా అదనపు భారం తప్పింది. ఈ కార్యక్రమంలో బార్ ఆ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి మక్కా నరసింహ, లైబ్రరీ సెక్రటరీ దేశగొని శ్రీశైలం, డైరెక్టర్లు నకరికంటి జ్యోతి, ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు బిక్షపతి, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, చామట్ల జంగయ్య, భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని సవరించాల్సిందే

### కేంద్రానికి లేఖ రాశామన్న మంత్రి సీతక్క

హైదరాబాద్,జూన్20(సాక్ష్యం): వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్కపేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడే జీవనోపాధి పనులను కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు. వరదలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలకు అనుమతి ఇవ్వాలని కోరారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కల పెంపకం, అటవీకరణ కార్యక్రమాలకు ఉపాధి విరామం వర్తింపజేయొద్దని అన్నారు. దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టంలో మార్పులు చేయాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుమురంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు.

**CHANGE OF NAME**

I, **ANNAM TAKSHITHA (Old Name),** H.No. 3-60, Bank Colony, Gopalpur, Hanumakonda Dist-506 015, T.G, have changed my name from **ANNAM TAKSHITHA** to **ANNAM TAKSHITHA RAO (New Name) D/o. ANNAM LAXMI NARSIMHA RAO** for all future purposes.

## యోధ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు

వాషింగ్టన్,జూన్20(సాక్ష్యం): లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహుపై ట్రంప్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన్ను యోధ ప్రధానమంత్రిగా అభివర్ణించారు. వాషింగ్టన్ సమీపంలో ఖతార్ కానుకగా ఇచ్చిన నూతన ఎయిర్‌ఫోర్స్ వన్ విమాన ఆవిష్కరణ అనంతరం ట్రంప్ మాట్లాడారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. అమెరికా, ఇజ్రాయెల్‌ల మధ్య చక్కటి పోరాటం జరిగిందన్నారు. 'నిస్సందేహంగా మేం ఇజ్రాయెల్‌తో చాలా బాగా పోరాడాం. ఆ దేశంతో మాకు గొప్ప సంబంధాలున్నాయి. మేము చాలా శక్తిమంతంగా ఉన్నాం. ఇక బీబీ(నెతన్యాహు).. ఓ యోధుడి లాంటి ప్రధానమంత్రి. ఆయన్ను అలాగే గుర్తించాలి. ఆ ఘనత ఆయనకు దక్కాల్సిందే' అని ట్రంప్ పేర్కొన్నారు. లెబనాన్‌లో ఇజ్రాయెల్ యుద్ధాన్ని కొనసాగించాలని ఆ దేశ ప్రధాని తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో ట్రంప్ ఈ రకంగా వ్యాఖ్యానించడం గమనార్హం. ఇక.. లెబనాన్ ప్రాంతంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలను, ముఖ్యంగా లెబనాన్‌పై జరగబోయే దాడుల విషయమై ట్రంప్ ప్రస్తావిస్తూ.. అలాంటి నిర్ణయాలపై నియంత్రణ అవసరమన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు టెహ్రాన్‌తో ఒప్పందం కుదిరినప్పటికీ.. లెబనాన్‌లో ఇరాన్ మద్దతుగల హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న పోరాటం పట్ల ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల ఓ సంభాషణలోనూ ఆయన నెతన్యాహునుద్దేశించి.. 'నీవు పిచ్చివాడివి.

## పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా ఎస్ కే హుస్సేన్ ఏకగ్రీవం

### జనరల్ సెక్రెటరీగా శ్రీకర్, గౌరవ అధ్యక్షుడిగా రేమల్లి శంకర్రావు ఎన్నిక

వర్ధన్నపేట, జూన్ 20(సాక్ష్యం): వర్ధన్నపేట మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఎస్కే హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎస్ కే హుస్సేన్, జనరల్ సెక్రెటరీగా శ్రీకర్, గౌరవ అధ్యక్షుడిగా రేమల్లి శంకర్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గం వివరాలు అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, జనరల్ సెక్రెటరీ ఆర్. శ్రీకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. కారుణ్య, ట్రెజరర్ ఎన్. లక్ష్మి, ఉపాధ్యక్షుడు కుమారి కే. జ్యోతిర్మయి, అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. రెడ్డి,



కల్చరల్ సెక్రెటరీ కుమారి సీహెచ్. సునీత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి. సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుమారి టి. అరుణ, అడ్వైజరీ సెక్రెటరీ ఈ. శ్రీను, పబ్లిసిటీ ఆర్గనైజర్ కే. నాగరాజు, ట్రెజరీ ఇన్‌చార్జ్ పి. శంకర్, సభ్యులు కుమారి బి. సరిత, సభ్యులు కుమారి ఈ. రాణి, సభ్యులు కుమారి పి. దివ్య, సభ్యులు కె. రవీందర్ రెడ్డి, ఈ ఎన్నికను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆమోదించారు. నూతన కార్యవర్గం కార్యదర్శుల సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి పాటుపడుతుందని సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పంచాయతీ కార్యదర్శులంతా అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని సభ్యులు ఆకాంక్షించారు.

**భారత్ ప్రీలామ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్**

**కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నంబర్: U74999TG2002PLC039517**
**రిజిస్టర్డ్ ఆఫీస్: ఎంఐజీ-261, కేపీహెచ్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72, తెలంగాణ - 500072, భారతదేశం**
**సంప్రదింపు నెం.: 9425041414, ఇ-మెయిల్:** ramdevsugar@gmail.com

ఫారం నెం. INC-26

(కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014 లోని నియమం 30 ప్రకారం)

**ప్రాంతీయ సంచాలకులు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, దక్షిణ-తూర్పు ప్రాంతీయ డైరెక్టరేట్ సమక్షంలో**

**కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014 లోని నియమం 30 ఉపనియమం (5) లోని క్లాజ్ (బి) సంబంధించి**

**మరియు**

**భారత్ ప్రీలామ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్** కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నంబర్: U74999TG2002PLC039517 రిజిస్టర్డ్ ఆఫీస్: ఎంఐజీ -261, కేపీహెచ్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72, తెలంగాణ - 500072, భారతదేశం

**........ పిటిషనర్**

ప్రజలకు ఈ ద్వారా తెలియజేయబడునది ఏమనగా, కంపెనీ 29 ఏప్రిల్ 2026 న జరిగిన అసాధారణ సాధారణ సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం, కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందుటకు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 ప్రకారం దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించుచున్నది. ఈ మార్పు ద్వారా కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్‌ను **తెలంగాణ రాష్ట్రం** నుండి **మధ్యప్రదేశ్ రాష్ట్రానికి** మార్చుటకు ఉద్దేశించబడినది.

కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్ మార్పు వల్ల ఎవరి ప్రయోజనాలు ప్రభావితమయ్యే అవకాశమున్నదో, వారు తమ అభ్యంతరాలను మరియు తమ ఆసక్తి స్వభావం, వ్యతిరేకతకు గల కారణాలను ప్రమాణపత్రంతో సహా, MCA-21 పోర్టల్ **(www.mca.gov.in)** లో ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారమ్ ద్వారా సమర్పించవచ్చు లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా క్రింది చిరునామాకు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు (14) రోజులలోపు పంపవచ్చు: ప్రాంతీయ సంచాలకులు 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500068, తెలంగాణ. అదేవిధంగా, అభ్యర్థి కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయ చిరునామాకు కూడా ఒక ప్రతిని పంపవలెను:

**ఎంఐజీ-261, కేపీహెచ్ కాలనీ, కూకట్‌దీతిజిజిపల్లి, హైదరాబాద్-72, తెలంగాణ- 500072, భారతదేశం**

**భారత్ ప్రీలామ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున**

| | |
|---|---|
| **వైభవ్ మహేశ్వరి** | **గగన్ మహేశ్వరి** |
| **డైరెక్టర్** | **డైరెక్టర్** |
| **డిఐఎన్: 02941227** | **డిఐఎన్: 02941237** |
| **తేదీ: 21-06-2026,** | **స్థలం:హైదరాబాద్** |

## పాస్‌పోర్ట్ ధృవీకరణ సేవల్లో వరుసగా రెండో ఏడాది ఏపీ పోలీసులకు ఉత్తమ ప్రతిభ పురస్కారం

సాక్ష్యం , విశాఖపట్నం

పాస్‌పోర్ట్ పోలీసు ధృవీకరణ సేవల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు వరుసగా రెండో ఏడాది జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. జూన్ 19న న్యూఢిల్లీలో నిర్వహించిన పాస్‌పోర్ట్ సేవా దివస్–2026 కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారుల




సదస్సులో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు ఉత్తమ ప్రతిభ పురస్కారం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ తరఫున గూఢచారి విభాగం పోలీసు సూపరింటెండెంట్ ఎ. రమాదేవి ఈ పురస్కారాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా పాస్‌పోర్ట్ ధృవీకరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా నిర్వహించినందుకు ఈ పురస్కారం లభించింది. పాస్‌పోర్ట్ జారీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ చేసిన కృషిని ఈ అవార్డు గుర్తించింది. గత ఏడాది కూడా ఇదే పురస్కారాన్ని అందుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ, వరుసగా రెండోసారి ఈ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. పాస్‌పోర్ట్ ధృవీకరణ సేవల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమిష్టి కృషికి ఈ అవార్డు నిదర్శనంగా నిలిచింది. ప్రజలకు సాంకేతికత ఆధారిత, నాణ్యమైన సేవలు అందించాలనే రాష్ట్ర పోలీసు శాఖ సంకల్పానికి ఇది మరో గుర్తింపుగా అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా గీతం వైద్య కళాశాలల పట్టభద్రుల దినోత్సవం

### 315 మంది విద్యార్థులకు వైద్య డిగ్రీల ప్రదానం

సాక్ష్యం , విశాఖపట్నం

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న జిమ్సర్, గీతం దంత వైద్య కళాశాలల పట్టభద్రుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 315 మంది విద్యార్థులకు వైద్య డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 153 మంది ఎంబీబీఎస్, 80 మంది బీడీఎస్, 50 మంది ఎండీ–ఎంఎస్, 32 మంది ఎండీఎస్ పట్టాలు అందుకున్నారు. ముఖ్య అతిథి డాక్టర్ సి.ఎన్. మంజునాథ్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో నైతిక విలువలు,







రోగుల పట్ల మానవీయ దృక్పథం, సమర్థవంతమైన సంభాషణ ఎంతో ముఖ్యమని అన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా వైద్యుల మానవీయ స్పర్శకు ప్రత్యామ్నాయం లేదని పేర్కొన్నారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ రోగుల పట్ల సేవాభావమే వైద్య వృత్తికి పునాది అని చెప్పారు. ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి వచ్చినప్పటికీ నైపుణ్యం కలిగిన వైద్యుల అవసరం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. జిమ్సర్ ప్రో–వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. గీతాంజలి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాధారిత వైద్య విద్యలో శిక్షణ పొందారని తెలిపారు. కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం పట్టభద్రులతో వైద్య వృత్తి విలువలను కాపాడుతూ సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## కంటిశుక్లంపై అపోహలను వీడండి

### – శస్త్రచికిత్సతో చూపు పునరుద్ధరణ సాధ్యం: నిపుణులు

సాక్ష్యం , విశాఖపట్నం



కంటిశుక్లం (క్యాటరాక్ట్) గురించి ప్రజల్లో నెలకొన్న అపోహలు, తప్పుడు ప్రచారాల కారణంగా అనేక మంది చికిత్సను ఆలస్యం చేసి చూపు సమస్యలను మరింత తీవ్రం చేసుకుంటున్నారని విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌కు చెందిన కంటిశుక్ల నిపుణులు డా. షయీజా సమీన్ హెచ్చరించారు. క్యాటరాక్ట్ అవగాహన మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కంటిశుక్లానికి సంబంధించిన ముఖ్యమైన అపోహలు, వాస్తవాలను వివరించారు. కంటి చుక్కలు, విటమిన్లు లేదా ఆయుర్వేద మందులతో కంటిశుక్లం తగ్గిపోతుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని నిపుణులు స్పష్టం చేశారు. కంటి సహజ లెన్స్‌లో ఏర్పడే మబ్బుదనాన్ని మందులతో తొలగించడం సాధ్యం కాదని, శస్త్రచికిత్స మాత్రమే శాశ్వత పరిష్కారమని తెలిపారు. కంటిశుక్లం కేవలం వృద్ధులకు మాత్రమే వచ్చే వ్యాధి కాదని, పుట్టుకతోనే శిశువులకు కూడా రావచ్చని పేర్కొన్నారు. అలాగే కంటి గాయాలు, మధుమేహం, స్టెరాయిడ్ మందుల దీర్ఘకాల వినియోగం వంటి కారణాలతో యువతలో కూడా ఈ సమస్య కనిపించవచ్చన్నారు. కంటిశుక్లం పూర్తిగా "పండిన" తర్వాతే ఆపరేషన్ చేయించుకోవాలనే అభిప్రాయం పాతకాలానికి చెందినదని చెప్పారు. ఆధునిక ఫాకోఎమల్సిఫికేషన్ సాంకేతికతతో ఏ దశలోనైనా సురక్షితంగా శస్త్రచికిత్స చేయవచ్చని, ఆలస్యం చేస్తే ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం క్యాటరాక్ట్ శస్త్రచికిత్స కేవలం 30 నిమిషాల లోపే పూర్తవుతుందని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం కూడా చాలా సందర్భాల్లో ఉండదని తెలిపారు. శస్త్రచికిత్స తర్వాత చాలా మంది రోగులు ఒకటి లేదా రెండు రోజుల్లోనే సాధారణ జీవితానికి తిరిగి వస్తున్నారని పేర్కొన్నారు.

## అన్నదాతకు అండగా 'అన్నదాత సుఖీభవ' – రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం

సాక్ష్యం , విశాఖపట్నం

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్' పథకం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పల్నాడు జిల్లా లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించిన నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగానికి పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా ప్రతి అర్హ రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు అందిస్తున్నాయని చెప్పారు.




ఈ ఏడాది తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షలకుపైగా రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని, తొలి విడతలో మొత్తం రూ.3,125.47 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం, సాగునీటి శాఖలు బలహీనపడ్డాయని, ప్రస్తుతం భూసార పరిరక్షణ, బిందు సేద్యం, తుంపర సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం వంటి కార్యక్రమాలను పునరుద్ధరించి రైతులకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మార్కెట్ ధరలు తగ్గిన సందర్భాల్లో పొగాకు, కోకో, ఉల్లి, తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి మద్దతు ధరలు, ప్రోత్సాహకాలు అందించిందన్నారు. రైతులు యూరియా ఎరువును అధికంగా వినియోగించకుండా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మంత్రి సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి, వ్యవసాయ రంగ ప్రగతికి ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఏటా రూ.20 వేలు ఇస్తామన్న హామీ

# నిలబెట్టుకున్నాం

- రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది
- 48 గంటల్లో ధాన్యం కొనుగోలు మొత్తాన్ని జమచేస్తున్నాం
- రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలి
- ఆంధ్రాను మించి తెలంగాణ ధాన్యం పండిస్తోంది
- వైకాపా హయాంలో రైతులు నానా కష్టాలు పడ్డారు
- లింగగుట్లో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల
- రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన చంద్రబాబు

పల్నాడు,జూన్20: రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి.. దాన్ని నిలబెట్టుకున్నా మని సీఎం చంద్రబాబు అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో 'పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ' నిధులను విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. నిధుల విడుదలకు సంబంధించి రైతులు తమ ఫోన్ ద్వారా వచ్చాయో లేదో చూసి చెప్పాలన్నారు. అక్కడే రైతులు సెలఅ÷–÷–ఫోన్లు ఊపుతూ వచ్చాయని సైగలు చేశారు. టెక్నాలజీ పెరగడంతో క్షణాల్లో వ్యవహారం తెలిసిపోతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టినందుకు తాము నమ్మకంగా పనిచేస్తున్నామని అన్నారు. వైకాపా హయాంలో అన్నదాతలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజలను కష్టాల్లోకి నెట్టడం తప్ప గొడ్డలి పార్టీకి మరేమీ తెలియదని విమర్శించారు. ఇవాళ యోగా, స్వచ్ఛాంధ్ర, అన్నదాత సుఖీభవ.. ఇలా మూడు మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నాను. నా జీవితంలో ఇవాళ్టికి మించిన ఆనందం మరొకటి లేదన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. విధ్వంసం నుంచి వికాసంవైపు తీసుకెళ్తామని మేం హామీ ఇచ్చాం. సంపద సృష్టించి.. రైతుల కష్టాలు తీరుస్తామని చెప్పాం. అన్నదాతలకు ప్రతి విషయంలో అండగా ఉన్నాం. బటన్ నొక్కగానే 99.8 శాతం మంది రైతులకు నిధులు జమయ్యాయి. గతంలో ధాన్యం కొని ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావు. మా ప్రభుత్వం 48 గంటల్లోనే డబ్బులు ఇస్తోందన్నారు. ఒకప్పుడు ఆంధ్ర అంటే వరి.. తెలంగాణ అంటే మెట్ట పొలాలు. ఇప్పుడు ఆంధ్రాను డామినేట్ చేసి తెలంగాణ వరిని పండిస్తోంది. మనం ప్రకృతి సేద్యం వైపు మళ్లాలి. ఎక్కువ రసాయనాలు వినియోగిస్తే.. ఇతర దేశాలు మన ఉత్పత్తులను దిగుమతి చేసుకోవు. రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని




కాపాడుతాం అని చంద్రబాబు అన్నారు. 'పీఎం కిసాన్– అన్నదాత సుఖీభవ' కింద తొలి విడతగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3,125 కోట్లు జమయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని మోదీ పాల్గొన్న పీఎం– కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి ముఖ్యమంత్రి వర్చువల్‌గా వీక్షించారు. లింగంగుంట్లలో ప్రజావేదిక సభ వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రాసెసింగ్ ఎ÷–లాంట్లు, వర్మీకంపోస్ట్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ నూనెగింజలు, ఆయిల్‌పామ్ మిషన్ ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- యోగాకు గుర్తింపు తెచ్చిన ఆధ్యాత్మిక వేత్త బాబా రాందేవ్
- ఉండవల్ల గుహల వద్ద అంతర్జాతీయ యోగా నిర్వహణ
- బాబాతో కలసి ఆసనాలు వేసిన చంద్రబాబు
- చంద్రబాబు విజనరీ నేత అన్న బాబా రాందేవ్

అమరావతి,జూన్20: దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాందేవ్ బాబా శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా పక్రియలను రాందేవ్ బాబా సీఎంకు వివరించారు. బాబారామ్‌దేవ్‌తో కలిసి సీఎం యోగా సాధన చేశారు. రామ్‌దేవ్ శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యోగాకు.. రాందేవ్ బాబా మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందన్న సీఎం.. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలు యోగాను అనుసరిస్తున్నాయని వివరించారు. బాబారామ్‌దేవ్ ఏదైనా చేయగలరన్నారు. యోగాకు.. రామ్‌దేవ్ మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. యోగా మన సంప్రదాయం, విజ్ఞానం, వారసత్వ సంపద అని చెప్పుకొచ్చారు. ప్రస్తుత సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందని సీఎం అన్నారు. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమని తెలిపారు. దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఏపీ మారనుందని పేర్కొన్నారు. ఉండవల్లి కొండల వద్ద యోగా.. చాలా అందమైన ఆలోచన అని అన్నారు. అమరావతి కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ నేషన్స్‌ను ఒప్పించి ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 31శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. రాందేవ్‌బాబా మాట్లాడుతూ.. అభివృద్ధి, విజన్ కలిగిన సీఎం.. చంద్రబాబు అని కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు దేశంలోనే విజన్ ఉన్న నాయకుడని అన్నారు. గత 30 సంవత్సరాలుగా చంద్రబాబు ఏం అడుగుతారో.. తాము అది చేస్తున్నామని తెలిపారు. యోగా మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమని రామ్‌దేవ్ బాబా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అందర్నీ సమానంగా చూస్తారని.. అందుకే ప్రజలు ఆయన్ను దేవుడిలా భావిస్తారన్నారు. అమరావతి దేవతల రాజధాని అని.. ఇక్కడ 40 శాతం పచ్చదనం, 60 శాతం నిర్మాణాలు ఉంటాయన్నారు. ఇది దేవ భూమి అని వెల్లడించారు. స్విట్జర్లాంట్ కోసం వెళ్లాల్సిన అవసరం లేదని... ఆంధ్రప్రదేశ్ వస్తే చాలని చెప్పారు. ఇక్కడి మామిడికాయలు, అరటిపండ్లు చాలా బాగుంటాయని.. ఎందుకంటే వాటిని సహజ సిద్ధంగా పండిస్తారని తెలిపారు. ఈసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' పేరుతో నిర్వహిస్తున్నామని రామ్‌దేవ్ బాబా పేర్కొన్నారు.

## విశాఖపట్నం పోర్టును సందర్శించిన ఐఏఎస్ ట్రైనీ అధికారులు

సాక్ష్యం, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా ఐఏఎస్ 2025 బ్యాచ్‌కు చెందిన శిక్షణలో ఉన్న అధికారులు (అసిస్టెంట్ కలెక్టర్లు అండర్ ట్రైనింగ్) శనివారం విశాఖపట్నం పోర్టును సందర్శించారు. దేశంలోని ప్రముఖ ప్రధాన నౌకాశ్రయాల్లో ఒకటైన విశాఖపట్నం పోర్టు కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, నిర్వహణ విధానాలపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా పోర్టు చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా శిక్షణార్థి అధికారులకు స్వాగతం పలికి, పోర్టు ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్యాచరణ సామర్థ్యాలు, ప్రాంతీయ, జాతీయ ఆర్థికాభివృ



ద్ధిలో పోర్టు పోషిస్తున్న కీలక పాత్రపై సమగ్ర ప్రజెంటేషన్ అందించారు. అనంతరం నిర్వహించిన ఇంటరాక్టివ్ సమావేశంలో పోర్టు సరుకు నిర్వహణ సామర్థ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునీకరణ–యాంత్రీకరణ కార్యక్రమాలు, కవర్డ్ స్టోరేజ్ సదుపాయాలు, సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేసిన నీటి వినియోగం, పెట్టుబడుల అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధి, అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్, ట్రక్ పార్కింగ్ టెర్మినల్ తదితర అంశాలపై అధికారులకు వివరించారు. అలాగే పోర్టు ద్వారా దిగుమతి–ఎగుమతి కార్యకలాపాల విస్తరణకు ఉన్న అవకాశాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన కల్పించారు. ఈ పర్యటన ద్వారా పోర్టు నిర్వహణ, వాణిజ్య కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై శిక్షణార్థి అధికారులు సమగ్ర అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరంజి కొరటి, వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఖాళీ ఖజానా అప్పగించిన జగన్

### చంద్రబాబు దక్షతతో గాడిలో పడుతున్న రాష్ట్రం

### రైతులు సేంద్రియ పంటలవైపు మొగ్గాలి: అచ్చన్నాయుడు

పల్నాడు,జూన్20: కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చేసరికి ఖజానా ఖాళీగా ఉందని, భయంభయంగానే పాలన మొదలుపెట్టామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అయినా ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు దక్షతతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని అన్నారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ఇన అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వైకాపా పాలనలో వ్యవసాయ, నీటిపారుదల శాఖలకు తాళాలు వేశారని ఆరోపించారు. రాష్ట్ర రైతులకు మేలు చేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టాం. రెండేళ్లుగా భూసార పరీక్షలు చేస్తున్నాం. డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయాలి. సేద్యంలో ఆధునిక పరిజ్ఞానం వినియోగించుకోవాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటించాలి. సేంద్రియ సాగు ఉత్పత్తులనే అనేక దేశాలు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలని సూచించారు. పంటలను అంతర్జాతీయ మార్కెట్లో అమ్మాలంటే సేంద్రియ వ్యవసాయం చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు.

## అరుదైన వ్యాధిగ్రస్తులకు సర్కార్ అండ

### ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి,జూన్20: ఆంధప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్–2021'కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ చెప్పారు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అతి త్వరలో పాలసీని రూపొందించి అరుదైన వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## సాయికృష్ణ అదృశ్యం కేసులో దర్యాప్తు ముమ్మరం

### స్వర్గపురి శ్మశాన వాటికలో డెడ్‌బాడీల దహనంపై ఆరా

విజయవాడ,జూన్20:

విజయవాడలో సాయికృష్ణ అదృశ్యం కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. సాయికృష్ణ డెడ్‌బాడీని స్వర్గపురి శ్మశానవాటికలో దహనం చేశారని ఆరోపణలు వస్తుండటంతో అక్కడ ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. మే 24, 25 తేదీల్లో స్వర్గపురి శ్మశానంలో జరిగిన గుర్తుతెలియని మృతదేహాల దహనంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మే 23వ తేదీ రాత్రి 8 గంటలకు రెండు గుర్తుతెలియని మృతదేహాలను స్వర్గపురికి తీసుకువచ్చినట్లు సిబ్బంది చెబుతున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత స్వర్గపురిలోకి మృతదేహాలకు ప్రవేశం ఉండదు. దీంతో స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఫోన్‌లో చెప్పటంతో రెండు మృతదేహాలను సిబ్బంది స్వర్గపురి మార్చురీలో ఉంచారు. రెండు మృతదేహాలను మే 24న ఖననం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ రెండు మృతదేహాలు 40 ఏళ్లు పై బడిన వారివిగా రికార్డుల్లో నమోదు అయ్యింది. 23 ఏళ్ల యువకుడిని దహనం చేసినట్లుగా ఎలాంటి రికార్డు నమోదు కాలేదు. స్వర్గపురిలో ఎలక్ట్రిక్ దహనాలు చేసే బాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం బాషాను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. బాషా ఫోన్‌ను సీఐ పవన్ కిషోర్ స్వాధీనం చేసుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల తీసుకున్న నిర్ణయం శాపంగా మారింది

మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు సాక్ష్యం న్యూస్:
ఆలేరు పట్టణం లో ని స్థానిక రహదారి బంగ్లాలో ని మీడియా సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల తీసుకున్న నిర్ణయం శాపంగా మారింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అంతే కొనుగోలు చేస్తామనడం సిగ్గుచేటు.. .రైతులకు బోనస్ ఇస్తామని



ఇప్పటి వరకు వేయకుకుండా ఎగొట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. 40శాతం రైతులకు మాత్రమే రైతు రుణ మాఫీ జరిగింది యూరియా యాప్ తెచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్నారు. కెసిఆర్ పాలనలో ముందస్తు ప్రణాళికతో యూరియా ఇబ్బంది లేకుండా రైతులకు అందించామని అన్నారు. రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రం లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనీ బీజేపీ ఎంపీ లు,నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఒప్పించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం లో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ జూన్ 20, (సాక్ష్యం)
యర్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చారు. పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్ మట్లాడుతూ ప్రజలే తమ సంతానం అని భావించి ప్రజా సేవ



చేస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు చల్లగా ఉండాలని, మరెన్నో పదవులు అధిరోహించి కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారాంరెడ్డి,కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ, గ్రామ సీనియర్ పెద్ద నాయకుడు వీరేపల్లి నాగేశ్వరావు,, పిండం మంగమ్మ, డైరెక్టర్ శ్రీనివాసరావు రామలక్ష్మి పురం దేవాలయ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కన్నరెడ్డి తదితరులు గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

## స్వామివారి సేవలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్:
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, సన్నిహితులు మోహన్ యశ్వంత్ పాటిల్,సుమిత అరుణ్ సింగ్ పాటిల్,





శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శనివారం ఉదయం యాదాద్రి దివ్య క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు శ్రీలక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్రతో కలిసి ఆలయానికి విచ్చేసిన వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మేళ తాళాలతో సాదర స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజు,మోహన్ యశ్వంత్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డిలకు వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం, పూలమాలలు వేసి,కండువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు. డి ఈ ఓ ప్రతాప నవీన్ కుమార్ శ్రీలక్ష్మీ నరసింహాస్వామి లడ్డు ప్రసాదాలు, అందజేశారు.

## ఇల్లందలో తాటి చెట్టుపై పిడుగు మంటలు

ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

వర్ధన్నపేట, జూన్ 20(సాక్ష్యం): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో గ్రామంలోని ఓ తాటి చెట్టుపై పిడుగు పడింది. పిడుగు ధాటికి ఒక్కసారిగా చెట్టుకు మంటలు అంటుకున్నాయి. జనవాసాలకు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకోవ డంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటలు ఎగసి పడడంతో స్థానికులు బయటకు పరుగులు తీశారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వర్షం కారణంగా మంటలు కొంతసేపటికి ఆరిపోయాయి. దీంతో ఇల్లంద గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## నేడు నీట్ రీ-ఎగ్జామినేషన్

మొదటిపేజీ తరువాయి..
పద్ధతిలో జరిగే ఈ ప్రవేశ పరీక్షకు 22.79 లక్షల మందికి పైగా వైద్య విద్యార్థులు హాజరుకానున్నారు. ఎటువంటి లోపాలు లేని ప్రక్రియను నిర్ధారించడమే లక్ష్యంగా అడ్మినిస్ట్రేటివ్ సంస్థలు దీనిని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నాయి. సంపూర్ణ పారదర్శకతను నిర్ధారించడానికి మరియు ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని 551 నగరాలు, 14 అంతర్జాతీయ ప్రాంతాలలో భారీ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసింది.మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు 3 గంటల 15 నిమిషాల పాటు జరిగే ఈ కీలక పరీక్షకు సమయం ఆసన్నమవడంతో, అభ్యర్థులు సజావుగా పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి మరియు చివరి నిమిషంలో అనర్థతకు గురికాకుండా ఉండటానికి కొన్ని కీలకమైన సన్నాహాలు మరియు నిబంధనలను తప్పక పాటించాలి. కొత్త కలర్ అడ్మిట్ కార్డ్‌ను డౌన్‌లోడ్ చేసి పరిశీలించుకోండి: ప్రతి అభ్యర్థి చేయవలసిన మొదటి మరియు అత్యంత కీలకమైన అడుగు.. అధికారిక చీూ పోర్టల్ నుండి కొత్తగా జారీ చేసిన రీ-ఎగ్జామినేషన్ అడ్మిట్ కార్డ్ యొక్క స్పష్టమైన కలర్ కాపీని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోవడం. రోల్ నంబర్, కేటాయించిన పరీక్షా కేంద్రం పేరు మరియు ఖచ్చితమైన చిరునామాతో సహా అన్ని వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో అభ్యర్థులు నిశితంగా పరిశీలించుకోవాలి. రద్దయిన మే సెషన్ నాటి పాత అడ్మిట్ కార్డులు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశానికి పూర్తిగా చెల్లవని గమనించడం ముఖ్యం. కొత్త ప్రింటవుట్‌తో పాటు, విద్యార్థులు తమ ప్రాథమిక రిజిస్ట్రేషన్ సమయంలో అప్‌లోడ్ చేసిన ఫోటోతో సరిపోయే రెండు ఒకేలాంటి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను, తనిఖీ కోసం ప్రభుత్వం జారీ చేసిన అసలైన ఫోటో గుర్తింపు కార్డును తమతో పాటు భద్రంగా ఉంచుకోవాలి.

నిర్వహించబడుతుంది. సాంకేతిక లేదా సర్వర్ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున, బయోమెట్రిక్ వైఫల్యాల ఆధారంగా ఏ అభ్యర్థిని వెనక్కి పంపకూడదని, బదులుగా మాన్యువల్ వెరిఫికేషన్ ప్రోటోకాల్ మరియు సంతకం చేసిన అండర్‌టేకింగ్ ద్వారా విద్యార్థులను అనుమతించాలని సంస్థల అధిపతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. అప్టికల్ స్కానర్లకు

ఎంబ్రాయిడరీ లేదా భారీ జేబులు లేని తేలికపాటి, హాఫ్-స్లీవ్స్ (సగం చేతుల) దుస్తులను ధరించాలని గట్టిగా సూచించారు. బూట్లు లేదా ఫార్మల్ షూస్ వంటి మూసివుండే పాదరక్షలు, అలాగే లోహపు ఆభరణాలు, గడియారాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను హాల్ లోపలికి పూర్తిగా నిషేధించారు. సాధారణ ఓపెన్ స్లిప్పర్స్ లేదా శాండల్స్ మాత్రమే ధరించి రావాల్సి ఉంటుంది. మానసిక ప్రశాంతత కోసం




అంతరాయం కలగకుండా ఉండటానికి అభ్యర్థులు తమ చేతులపై ఎటువంటి సిరా, రసాయన గ్రీజు లేదా మెహందీ (గోరింటాకు) గుర్తులు లేకుండా పూర్తిగా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. డ్రెస్ కోడ్, గేట్ వేళల కఠిన నిబంధనలు: పరీక్షా కేంద్రానికి చేరుకునే సమయాలు మరియు వస్త్రధారణకు సంబంధించి ఏజెన్సీ కఠినమైన విధానాన్ని అమలు చేస్తోంది. పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 11:00 గంటలకే తెరుచుకుంటాయి మరియు మధ్యాహ్నం 1:30 గంటలకు ఖచ్చితంగా మూసివేయబడతాయి. ఆలస్యంగా వచ్చేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోరని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీ ప్రక్రియను సులభతరం చేయడానికి, విద్యార్థులు పెద్ద బటన్లు,

అంతర్జాతీయ యోగా దినోత్సవ పద్ధతులు: పరీక్షా తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంతో కలిసి రావడం అభ్యర్థులకు ఒక మంచి అవకాశంగా మారింది. పరీక్షకు ముందు లోతైన శ్వాస వ్యాయామాలు (దీర్ఘ శ్వాస) లేదా ప్రాథమిక స్ట్రెచింగ్స్ వంటి మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులను అనుసరించడం ద్వారా చివరి నిమిషంలో వచ్చే ఆందోళన మరియు శారీరక అలసటను తగ్గించుకోవచ్చు. ఈ సంవత్సరం పరీక్షా సమయాన్ని 195 నిమిషాలకు (3 గంటల 15 నిమిషాలు) పెంచినందున, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మరియు బయాలజీ విభాగాలను సమర్థవంతంగా పూర్తి చేయడానికి ప్రశాంతమైన మానసిక స్థితి, స్థిరమైన శారీరక భంగిమ ఎంతో అవసరం.

## ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం




మొదటిపేజీ తరువాయి..
అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా ప్రక్షాళన జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే సర్ ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం ఇస్తారని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా అందరికీ ఫాం ఇస్తారన్నారు. ఎన్యూమరేషన్‌లో ముస్లిం, హిందూ అనే వ్యత్యాసం ఉండదని చెప్పారు. ఒక వర్గం ఓట్లు తొలగిస్తారనే ఆందోళన అవసరం లేదని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

## పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

మొదటిపేజీ తరువాయి..
రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్



వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు పశుసంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు.ల్గ÷తుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయులు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

## యోగా ఫర్ హెల్తీ ఏజింగ్

మొదటిపేజీ తరువాయి..
ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. నేడు ఉదయం 5 గంటలకు



ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వేలాది మంది యోగా సాధకులు ప్రత్యక్షంగా పాల్గొననుండగా, దేశ విదేశాల నుంచి లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనే అవకాశం ఉంది. కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా నిర్వహించే ఈ సామూహిక యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ స్వయంగా పాల్గొని దేశ ప్రజలకు మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన యోగా సంగమ్ పోర్టల్‌కు అపూర్వ స్పందన లభించింది. ఇప్పటికే 6 లక్షలకు పైగా సంస్థలు ఇందులో నమోదు కావడం విశేషం. యోగాను ప్రజా ఉద్యమంగా మార్చే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా అధికారులు పేర్కొంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవానికి విశేష ఆదరణ లభిస్తోంది. ఇండియా కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ సమన్వయంతో ప్రపంచవ్యాప్తంగా 210కి పైగా భారతీయ మిషన్లు, దాదాపు 2,500 ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. దీంతో భారతీయ యోగా సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట, హరిద్వార్, కోణార్క్ సూర్య దేవాలయం, హంపి, మహాబలిపురం, హైదరాబాద్ సహా 100 చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు జరగనున్నాయి. భారతీయ సంస్కృతి, వారసత్వం, యోగా సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా స్వీకరించాలనే సందేశాన్ని మరోసారి బలంగా వినిపించనుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల రుగ్మతల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.

## నీట్ అడ్మిట్ కార్డుల్లో లోపాలు

మొదటిపేజీ తరువాయి..
సమయం దగ్గరపడుతోన్న నేపథ్యంలో అబ్దుల్లా మహ్మద్ తాలిబ్ అనే అభ్యర్థి.. శుక్రవారం సాయంత్రం తన అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్షా కేంద్రాన్ని చూసి అవాక్కయ్యాడు. అబుధాబీలోని ఓ భారతీయ స్కూల్‌లో ఎన్‌టీఏ అతడికి పరీక్షా కేంద్రాన్ని కేటాయించింది. ఈ అడ్మిట్ కార్డుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. తాము ఇచ్చిన ఆప్షన్లలో అలాంటి కేంద్రం ఏదీ లేదని విద్యార్థి తండ్రి మీడియాతో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల్లోపు కొత్త అడ్మిట్ కార్డు జారీ చేస్తామని తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సమయం తక్కువగా ఉన్నందున నాగ్‌పూర్‌నే పరీక్షా కేంద్రంగా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో తన కొడుకు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యపై ఎన్‌టీఏ కూడా స్పందించింది. సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సమస్యను పరిష్కరిస్తున్నామని.. కొన్ని గంటల్లోనే ఆ విద్యార్థికి పరీక్షా కేంద్రాన్ని కేటాయిస్తామని స్పష్టంచేసింది. కాగా.. అడ్మిట్ కార్డులో వ్యక్తిగత వివరాలు, పరీక్ష కేంద్రాలు ఇతర ముఖ్యమైన అంశాల్లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈసందర్భంగా ఎన్‌టీఏ అభ్యర్థులకు సూచించింది. ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో రద్దయిన నీట్ ఎంట్రన్స్ పరీక్షను నేడు మరోసారి నిర్వహించనున్న విషయం తెలిసిందే. రీ-నీట్ అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకుని చూస్తే జరిగిన పొరపాటు గురించి తెలిసిందని అబ్దుల్లా మొహమ్మద్ తాలిబ్ అనే విద్యార్థి తెలిపాడు. తాను భారత్‌లో ఉంటే తన పరీక్ష కేంద్రం మాత్రం యూఏఈలో ఉన్నట్లు అడ్మిట్ కార్డులో కనిపించిందని అన్నాడు. నాగ్‌పూర్‌లో పరీక్ష కేంద్రం కోసం అతడు దరఖాస్తు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయం ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లగా సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని సంస్థ తెలిపినట్టు విద్యార్థి తండ్రి తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని, సవరించిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని పేర్కొన్నట్టు చెప్పారు. ఈ మేరకు ఎన్‌టీఏ నుంచి ఈమెయిల్ వచ్చిందని వెల్లడించారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రం లో తొలిసారిగా జనరల్ సర్జరీ సేవలు ప్రారంభము

సాక్ష్యం జూన్ 20 పాలేరు :
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వైద్య విధాన పరిషత్ సి హెచ్ సి ఆసుపత్రిలో తొలి సివిల్ సర్జరీ సేవలు మండలం లోని వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన సీతారాములనే వృద్ధుడు గత కొద్ది సంవత్సరాలుగా ఐడ్రోసిల్ తో బాధపడుతూ ఇన్ఫెక్షన్ గురి కావడంతో శనివారం



ఆయన కుటుంబ సభ్యులు తిరుమలాయపాలెం ఆసుపత్రికి తీసుకువెళ్లారు దీంతో ఆసుపత్రి సూపరిండెంట్ కృపా ఉష్శ్రీ సివిల్, సర్జన్ డాక్టర్ విసంపల్లి వెంకటేశ్వర్లు, మత్తు డాక్టర్ లవన్ కుమార్ ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్స నిర్వహించి హైడ్రోసిల్లి పూర్తిగా తొలగించారు. తిరుమలాయ పాలెం ఆసుపత్రిలో శనివారం తొలిసారిగా జనరల్ సర్జరీ సేవలు ప్రారంభం కావడంతో డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న సీతారాములు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సర్జరీని విజయవంతం చేసిన వైద్యులను అభినందించారు.

## తెలంగాణ స్వాప్నికులు ప్రొఫెసర్ జయశంకర్

తెలంగాణ సాధనే శ్వాసగా జీవించిన సార్ వర్ధంతి సందర్భంగా త్యాగం, కృషిని గుర్తు చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్ 20(సాక్ష్యం):
తెలంగాణ జాతిపిత, స్వరాష్ట్ర స్వాప్నికులు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాన్ని, కృషిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలుగా ఆయన జీవితాన్ని గడిపారని గుర్తు చేసుకున్నారు. ఆ మహనీయుడి త్యాగాన్ని తెలంగాణ సమాజం, ప్రజా ప్రభుత్వం సదా గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఆ మహనీయుడి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు కోసం ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని జయశంకర్ సార్ వ్యతిరేకించారని తెలిపారు. ఏపీలో విలీనంతో జరిగిన అన్యాయాన్ని ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు.

# అన్ని గ్రామాల రోడ్లకు మహర్దశ







**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (జూన్ 20):** రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చింతలపాలెం మండలం చింతలపాలెం లో రూ 10 కోట్లతో నిర్మాణం చేసిన మేళ్లచెరువు నుండి చింతిర్యాల వరకు బిటి డబుల్ రోడ్డుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు తదుపరి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన చింతలపాలెం మండలంలో గతంలో రోడ్లు,ప్రభుత్వ కార్యాలయాలు సరిగ్గా లేవని ఇప్పుడు చింతలపాలెం మండలంలో పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం మంజూరు చేయడం జరిగినది పనులు పూర్తికావస్తునందున త్వరలో ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని,అలాగే మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా మండలంలోని చాలా గ్రామాలకు సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఆర్ అండ్ బి ఎస్ సి సీతారామయ్య, చింతలపాలెం తాసిల్దార్ డిసిసి జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య,సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**ఖానాపురం జూన్ 20 (సాక్ష్యం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించబడుతుందని ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం అశోక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత విద్య ,యూనిఫాం,పౌష్టికాహారం ,అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన అందించబడుతుందని పలువురు తల్లిదండ్రులకు వివరించారు. ఈసందర్భంగా మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ 1వ వార్డ్ మెంబర్ ఆబోతు రవికుమార్ తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. వారితో పాటుగా రాజబోయిన వెంకటేష్ కుమారుడు ,ఎద్దు మహేందర్ కుమారుడు ,ఎస్.కె రజాక్ కుమారుడు ,ఎస్.కె. యాకూబ్ పాషా కుమారుడు, సాదం రాజశేఖర్ కుమార్తెను ప్రభుత్వ బడిలో చేర్పించి అదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాగ్య ,వీరన్న ,అశోక్ , మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె కమాలుద్దీన్ , మాజీ సర్పంచ్ భూక్య నరసింహా, మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల యాకన్న , వార్డ్ మెంబర్ మీరా సాహెబ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన కొమురెల్లి , ప్రైమరీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం
# అందజేసిన ర్యాల రాజేందర్ యాదవ్

**సికింద్రాబాద్, జూన్ 20 (సాక్ష్యం):** సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి మెట్టుగూడకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి కుమారుడి విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ విద్యార్థి చదువుకు అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహకరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాళ్లు పుష్పమ్మ, స్రవంతి, సుజాతతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తడ్కల్‌లో టీవైజేఎఫ్ ఆత్మీయ సమ్మేళనం ఘన విజయం

**– రాష్ట్ర కార్యదర్శి షేక్ ఫయాజ్‌కు ఘన సన్మానం – జర్నలిస్టుల సంక్షేమమే టీవైజేఎఫ్ లక్ష్యం**





**నారాయణఖేడ్, జూన్ 20:(సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామంలో తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీవైజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీవైజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఫయాజ్‌ను ఆహ్వానించి, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం మాట్లాడిన షేక్ ఫయాజ్ మాట్లాడుతూ..“జర్నలిస్టుల సంక్షేమమే టీవైజేఎఫ్ ప్రధాన లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఐడీ కార్డులు అందించడంతో పాటు, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా అవకాశాలు కల్పించే దిశగా సంఘం నిరంతరం కృషి చేస్తోంది. ప్రతి జర్నలిస్టు సంఘ బలోపేతానికి కృషి చేయాలని, ఐక్యంగా ముందుకు సాగితేనే జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని” అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ సభ్యులకు, జర్నలిస్టు మిత్రులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టీవైజేఎఫ్ మరింత బలోపేతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో 2771 కేసుల పరిష్కారం







**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( జూన్.20)** మహబూబాబాద్ ఇంచార్జ్ జిల్లా జడ్జి ఎం.ఆర్. సునీత ఆదేశాల మేరకు శనివారం మహబూబాబాద్ కోర్టులలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 2771 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి లోక్ అదాలత్ ను ప్రారంభించారు. మొదటగా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకి సంబంధించి 2017లో దాఖలైన ఒక సివిల్ వివాదాన్ని రాజీ మార్గంలో న్యాయమూర్తి పరిష్కరించి లోక్ అదాలత్ అవార్డును జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని డబ్బుని ఆదా చేసుకోవడంతో పాటు సమాజంలో శాంతి సామరస్యాలు నిలదొక్కుకుంటాయన్నారు. సివిల్ కేసులో లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే అందులో ఇదివరకే చెల్లించిన కోర్టు ఫీజును వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గంగా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని ఇందుకు న్యాయవాదులు తగిన సహకారం అందిస్తారన్నారు. అనంతరం వివిధ కోర్టులలో అదాలత్ లు నిర్వహించారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి 94 కేసులు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఏ కృష్ణ తేజ 206 కేసులు, రెండవ శ్రేణి మేజిస్ట్రేట్ రవికుమార్ 2078 పెట్టి కేసులు లోక్ అదాలత్ లో రాజీమార్గంలో పరిష్కరించారు. ఇతర సివిల్ కేసులు 10 పరిస్కారమయ్యాయి. ప్రభుత్వ న్యాయవాదు లు టి. నగేష్ కుమార్, ఏ. శ్రీనివాస్, జి. సునీత లు పాల్గొన్నారు. న్యాయవాదులు జి. కమల్ కుమార్, ఎన్. శృతి, కే. మౌనిక, వి. సుభాష్, టి. సైదులు లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించారు. తొర్రురు లో జరిగిన జాతీయ లోక్ అదాలకు లో 383 కేసులు పరిష్కారమయ్యాయి.

# మాదిగలారా రండి కదిలి రండి ! మాదిగ యువతీ, యువకుల్లారా !

**విద్యార్థి, మేధావులారా, కార్మిక, కర్షకుల్లారా ! అందరం ఒక్కటవుదాం.హక్కులను సాధించుకుందాం.**



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( జూన్.20)** గత 78 సంవత్సరాలుగా రాజకీయంగా, ఆర్థికంగా కోల్పోతున్న హక్కుల కోసమే మాదిగ మహాశక్తి ఆవిర్భవించింది. గౌరవ శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గారు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి తేది. 05-04-2026 రోజున బషీర్బాగ్ లో జెండా ఆవిష్కరించి లక్షలాది మంది కార్యకర్తలతో ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో మాదిగలకు ఏవిధంగా అన్యాయం జరుగుతుందో కార్యకర్తలకు మరియు పార్టీల స్వీయకుల సమక్షంలో ప్రసంగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముగ్గురు యం.పి. లు మరియు రాజ్యసభ సీటుని 70 లక్షలు ఉన్న మాదిగలలో ఎవ్వరికి ఇవ్వక పోవడం అనేది యాదృచ్ఛికంగా జరిగింధి. కుట్ర జేసింద్రా... ఈ అంశాలను రాష్ట్ర మాదిగ ప్రజానికానికి తెలియజేసే ప్రయత్నంలో భాగంగా వరంగల్లో, పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాలో వేలాది మాదిగ యువ కార్యకర్తలతో ప్రదర్శన మరియు సభలు నిర్వహించడం జరిగింది. రాజకీయ వివక్షతకు గురికాబడుతున్న మాదిగ యువతలో ఉప్పెనలా కదిలి వస్తుంది.అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పట్టణంలో తేది: 29.06,2026 నాడు మాదిగ మహాశక్తి ప్రదర్శన జరగబోతుంది. ఇందులో ఇతర సామాజిక బి.సి. వర్గాలు ఈ మాదిగ మహాశక్తి కార్యకర్తలకు మద్దతుగా వేల సంఖ్యలో పాల్గొనబోతున్నారు.మాదిగలకు పార్టీలతో సంబంధం కాకుండా మాదిగ జాతినే ఏకీకరణ చేసే ప్రయత్నంలో గౌరవ మోత్కుపల్లి నర్సింహులు గారు వివిధ పార్టీలలో ఉన్న మాదిగలను మరియు మాదిగ కుల సంఘాల అన్నింటిని కూడా ఈ మాదిగ మహాశక్తి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు.మోత్కుపల్లి నర్సింహులు గారి నాయకత్వం వర్ధిల్లాలి మాదిగ మహా శక్తి రాష్ట్ర నాయకులు పల్లెల వీరాస్వామి,వశపాక నరసింహ,పార్నంది రామయ్య,హోమరాపు వీరాస్వామి,జెల్లే శ్రీనివాస్ ,గణిపాక స్వామి ,రఘునపు కుమార్ ,సంఘాల స్వామి ,చిలుముల్ల స్వామి ,బోరగాళ్ల దుర్గారావు ,ఎలుకపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.స్థలంహో ఈ నెల 29 వి.ఎన్.ఆర్. గార్డెన్స్, మహబూబాబాద్ లోహోజరిగే మాదిగ మహాశక్తి సభను విజయవంతం చేయాలనీ పల్లెల వీరాస్వామి విజ్ఞప్తి చేశారు

# అభివృద్ధిలో చిల్కానగర్ డివిజన్ అగ్రగామి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**– రూ.67 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





**ఉప్పల్, జూన్ 20 (సాక్ష్యం):** ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లో రూ.67 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, చిల్కానగర్ బీరప్పగడ్డ డివిజన్‌కు నియోజకవర్గంలోనే అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని తెలిపారు. మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రణాళికాబద్ధంగా డివిజన్ అభివృద్ధికి కృషి చేశారని అభినందించారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.26.75 లక్షలు, శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.16.50 లక్షలు, బాలాజీ ఎన్‌క్లేవ్‌లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.11 లక్షలు కేటాయించి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే బాలాజీ ఎన్‌క్లేవ్‌లో రూ.10 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన నూతన పార్కును ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బాలాజీ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల పంటలు కొనం అంటే ఊరుకోం

**– 70 లక్షల రైతులతో జంగ్ సైరన్ మోగిస్తాం – రాయపర్తిలో బీఆర్ఎస్ నేతల ఫైర్**

**రాయపర్తి, జూన్20(సాక్ష్యం):** రైతన్నలు అరుగాలం కష్టపడి పండించిన పంటను కేంద్రం చెప్పిన కోటా వరకే కొంటామని, అదనంగా ఒక్క గింజ కొనే ప్రసక్తే లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డురంగా ఉందని రైతుల పంటలు కొనకుంటే 70 లక్షల రైతులతో జంగ్ సైరాన్ మొగిస్తామని మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,లు మండిపడ్డారు. శుక్రవారం రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్యరాష్ట్రంలో అరవైఏళ్లపాటు తెలంగాణ రైతులు అరిగోస పడ్డారని, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమానికి పునాది కూడా రైతుల కష్టాలు, కన్నీళ్లే అని తెలిపారు. నీళ్లు నిధులు నియామకాలు అనే ఉద్యమ నినాదాన్నే కేసీఆర్ తెలంగాణ తొలి ప్రభుత్వ విధానంగా మార్చారని గుర్తుచేశారు. మిషన్ కాకతీయ ద్వారా 45 వేల చెరువుల పూడిక తీసి భూగర్భజలాలను పెంచామని, కాళేశ్వరం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించామని చెప్పారు. దేశ చరిత్రలో ఏ పాలకుడు ఆలోచించని విధంగా రైతు బంధు పేరిట పెట్టుబడి సాయం, రైతు కుటుంబానికి ఐదు లక్షల రైతుబీమాను అమలుచేశామని వివరించారు. కేవలం కేంద్రం పెట్టిన టార్గెట్ ప్రకారం మాత్రమే పంటలు కొనుగోలు చేస్తే, ఇక రాష్ట్ర ప్రభుత్వం ఉండి ఎందుకు అని నిలదీశారు. ఇది రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులను నమ్మించి గొంతు కోయడమే అని ధ్వజమెత్తారు. రాష్ట్ర సర్కారు ఇంత దారుణంగా చేతులెత్తేస్తే ఇక 70 లక్షల మంది రైతులకు దిక్కెవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకూ కొనకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. పదేళ్లపాటు వ్యవసాయ విప్లవానికి కేరాఫ్‌గా నిలిచిన తెలంగాణను వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్రలపై 70 లక్షల మంది రైతులు, 4 కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గారే నర్సయ్య, చందు రామ్, గాదె రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఎండీ యూసఫ్, ఐత రవి, చందు లక్ష్మన్, ఐత జంపి, మహేందర్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్‌తో యువకుడి మృతి బాధాకరం

**– మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట, జూన్ 20(సాక్ష్యం):** వర్ధన్నపేట మండలం భావానికుంట తండా గ్రామానికి చెందిన నునావత్ గణేష్ శుక్రవారం కరెంట్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందిన ఘటనపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం వర్ధన్నపేట మార్చురిలోని గణేష్ మృతదేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ మృతికి సంతాపం తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు వార్డు సభ్యులు ఆదర్శం

■ స్టీల్ ప్లేట్లు తెచ్చుకున్న మహిళా ప్రతినిధులు

■ శాలువాతో ఘనంగా సత్కరించి చిరు కానుకలను అందించిన ఎంపీడీవో

**రాయపర్తి, జూన్ 20(సాక్ష్యం):** ప్రజల అలవాట్లలో మార్పు తీసుకువచ్చి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని రాయపర్తి ఎంపీడీవో కూచన ప్రకాశ్ పిలుపునిచ్చారు. రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించిన 2వ, 3వ బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమంలో స్ఫూర్తిదాయక సంఘటన చోటుచేసుకుంది. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పిలుపునిస్తూ శిక్షణకు హాజరైన పలువురు మహిళా వార్డు సభ్యులు తమ ఇళ్ల నుండి స్వయంగా స్టీల్ ప్లేట్లను తెచ్చుకుని మధ్యాహ్న భోజనం చేశారు. పర్యావరణ



పరిరక్షణపై మహిళా ప్రతినిధులు చూపిన ఈ చొరవను ఎంపీడీవో కూచన ప్రకాశ్ ప్రత్యేకంగా



అభినందించారు. సదరు మహిళా ప్రజాప్రతినిధులను శాలువాతో ఘనంగా సత్కరించి చిరు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కూచన ప్రకాశ్ మాట్లాడుతూ సమాజంలో మార్పు అనేది మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మహిళా వార్డు సభ్యులు ఇంటి నుండి ప్లేట్లు తెచ్చుకోవడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. గ్రామాల అభివృద్ధిలో, ప్రజల అలవాట్లలో మార్పు తీసుకురావడంలో వార్డు సభ్యులు, ఉప సర్పంచులు కీలక పాత్ర పోషించాలని వీరిని చూసి గ్రామాల్లోని ప్రజలంతా స్ఫూర్తి పొందాలి అని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ఉప సర్పంచులతో పాటు శిక్షకులు విజేందర్, నర్సయ్య, పద్మనాభ స్వామి మరియు మండల పరిషత్ సిబ్బంది వరుణ్, పాషా, ఈ పంచాయితీ ఆపరేటర్లు సంతోష్, సతీష్ మరియు తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# స్టీమ్ రైస్ నాణ్యతపై సంతృప్తి

■ పాఠశాలలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాల్లో రాష్ట్ర పౌర సరఫరాల అధికారుల ఆకస్మిక తనిఖీలు

**మహబూబ్‌నగర్, జూన్ 20 ( సాక్ష్యం బ్యూరో )** రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అధికారుల బృందం శనివారం మహబూబ్‌నగర్ పట్టణం, దేవరకద్ర మండల పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్) ఈ. భాస్కర్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ రహ్మాన్, సంతోష్, ఈటీఎఫ్ సిబ్బందితో కూడిన బృందం జిల్లా మేనేజర్ ఎ. రవి నాయక్, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాజీవ్ రెడ్డి, దేవరకద్ర ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్తియాజుద్దీన్‌లతో కలిసి తనిఖీలు చేపట్టింది. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీసీ బాలికల కళాశాల వసతి గృహం, రేషన్ షాప్ నెం.13తో పాటు దేవరకద్ర మండలంలోని కేజీబీవీ



పాఠశాల, అమ్మాపూర్ గ్రామంలోని రేషన్ షాప్ నెం.9లను పరిశీలించారు. ఈ సందర్భంగా సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరీక్షించేందుకు నమూనాలను సేకరించారు. తనిఖీ బృందం విద్యార్థులు, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంది. ప్రభుత్వం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్ నాణ్యత పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. స్టీమ్ రైస్ వండటానికి అనుకూలంగా ఉండటంతో పాటు రుచికరంగా ఉండి వృథా కాకుండా వినియోగించగలుగుతున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్‌ను కొనసాగించాలని వారు కోరినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, వసతి గృహాలకు నాణ్యమైన స్టీమ్ రైస్‌ను అందిస్తున్నందుకు విద్యార్థులు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు తనిఖీ బృందం పేర్కొంది.

# నీట్-2026కు మహబూబ్‌నగర్ సిద్ధం

■ 13 కేంద్రాల్లో 4,291 మంది విద్యార్థులు హాజరు ■ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

**మహబూబ్‌నగర్, జూన్ 20 ( సాక్ష్యం బ్యూరో )** జూన్ 21న నిర్వహించనున్న నీట్–2026 ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 13 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4,291 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షల సజావు నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డులో నిర్దేశించిన చోట పాస్‌పోర్ట్ సైజు ఫోటో అతికించి తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు కనీసం రెండు గంటల ముందుగానే చేరుకోవాలని, ఒక రోజు ముందే పరీక్షా కేంద్రం లొకేషన్‌ను పరిశీలించుకోవాలని సూచించారు. అభ్యర్థులు సాధారణ దుస్తుల్లో రావాలని, ఆభరణాలు, మెటల్ వస్తువులు ధరించరాదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు, ఫేస్ వెరిఫికేషన్, ఫ్రిస్కింగ్ వంటి భద్రతా తనిఖీలు తప్పనిసరిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, పుస్తకాలు, నోట్స్, స్టడీ మెటీరియల్ వంటి నిషేధిత వస్తువులను తీసుకురావద్దని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, బుక్ స్టాళ్లు పరీక్ష సమయాల్లో మూసివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ



చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దివ్యాంగుల కేటగిరీకి చెందిన అభ్యర్థులు, ఎన్‌టీఏ నిబంధనల ప్రకారం స్క్రైబ్ సౌకర్యం పొందే వారికి అదనంగా ఒక గంట సమయం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్వో ఏ. నిర్మల, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, నోడల్ అధికారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం

**సాక్ష్యం జూన్ 20 భద్రాద్రి కొత్తగూడెం.**

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, పాల్వంచలో శనివారం యోగా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి అనురాధ గారు పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు.అలాగే ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను అధిగమించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా





అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి సంగీత గారు, అధ్యాపక బృందం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారతీయులే

■ సుధా ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్

**పాలకుర్తి జూన్ 20(సాక్ష్యం):**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా టెక్నో స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ..2026 సంవత్సరానికి గానూ అంతర్జాతీయ యోగా దినోత్సవం అధికారిక థీమ్: ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం




యోగా, వయస్సు పెరుగుతున్న కొద్దీ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, చలనశీలత ను , దృఢత్వాన్ని కాపాడుకోవడంలో యోగా ప్రాముఖ్యతను ఈ థీమ్ తెలియజేస్తుందని అన్నారు. అంతే కాకుండా ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతీయులేనని, యోగాతో ఏకాగ్రత పెరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శరత్ రెడ్డి విద్యార్థులచే యోగ డే ఆకారంలో చిన్నారులను కూర్చోబెట్టి, విద్యార్థులచే ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ కుమార్, డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని సేవలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, సన్నిహితులు మోహన్ యశ్వంత్ పాటిల్,సుమిత అరుణ్ సింగ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శనివారం ఉదయం యాదాద్రి దివ్య క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు శ్రీలక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్రతో కలిసి ఆలయానికి విచ్చేసిన వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మేళ తాళాలతో సాదర స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజు,మోహన్ యశ్వంత్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డిలకు వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం, పూలమాలలు వేసి,కండువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు. డి ఈ ఓ ప్రతాప నవీన్ కుమార్ శ్రీలక్ష్మీ నరసింహాస్వామి లడ్డు ప్రసాదాలు, అందజేశారు.



# సూర్య తండాలో ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన

■ ఫౌండేషన్ తరపున రూ.51 వేలు విరాళం

■ గ్రామాలభివృద్ధికి, దేవాలయాల నిర్మాణాలకి తమ ఫౌండేషన్ సహకరిస్తుంది ■ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జూన్ 20(సాక్ష్యం):** గ్రామాలభివృద్ధికి, దేవాలయాల నిర్మాణానికి తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, బొడ్రాయి, దుర్గమ్మ పండుగల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల ప్రకారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,



బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులకు పరుపాటి



శ్రీనివాస్ రెడ్డి రూ.51,000 విరాళం అందించారు. గ్రామాభివృద్ధికి, దేవాలయాల నిర్మాణానికి తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఆయన తెలిపారు. తండాలో





దుర్గమ్మ పండుగ, బొడ్రాయి పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సహకారంపై గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గుగులోత్ జాజు నాయక్, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, గాదె రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, మునవత్ నారాయణ, చందు లక్ష్మన్, విజయ్, మునవత్ శంకర్, మునవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనపనార సాగుపై రైతులకు అవగాహన

**చిట్యాల జూన్ 20(సాక్ష్యం);**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో జనపనార సాగును ప్రోత్సహించేందుకు చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కాటం వెంకన్న (వెంకటేశం) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 50 నుండి 100 ఎకరాల్లో జనపనార సాగు చేసేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రశేఖర్ గారు రైతులకు విత్తనాలు విత్తే పద్ధతులు మరియు పంటలో పాటించాల్సిన మెరుగైన సాగు మెలకువలపై దిశానిర్దేశం చేశారు. శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించే అవకాశం ఉందని ఆయన రైతులకు వివరించారు. అంతేకాకుండా, పండిన



పంటను ఎకరాకు 4,500 నుంచి 5,000 రూపాయల వరకు ధర చెల్లించి తామే కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్లు డాక్టర్ ప్రసన్నకుమార్, గుండె పద్మ, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఏవో గిరిబాబు, ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ ఎదుల అజిత్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ■ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా బదావత్ సీత మహాలక్ష్మి



**కోదాడ, జూన్20, (సాక్ష్యం)**

కోదాడ మండల ఉపసర్పంచుల సమావేశంలో మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా బదావత్ సీత మహాలక్ష్మి కుమారస్వామిని ఉపసర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో ఉపసర్పంచుల సంక్షేమం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు బదావత్ సీత మహాలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి, ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులు నియంత్రించాలి



**దేవరకొండ, జూన్ 20 (సాక్ష్యం)** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ వస్తువులను బలవంతంగా విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడి చేస్తున్నాయని బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ ఆరోపించారు. దేవరకొండ పట్టణంలో బీసీ సంఘ దేవరకొండ నియోజకవర్గ ముఖ్యకార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ.... విద్యను వ్యాపారంగా మార్చి ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం బాధాకరమన్నారు. విద్యార్థులు పాఠశాలల వద్ద నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న, పుస్తకాలు-యూనిఫాంల విక్రయాలను బలవంతం చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ పాఠశాలల దోపిడికి అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్, బీసీ పొలిటికల్ జేఏసీ దేవరకొండ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సత్యం, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ నేరడుగొమ్ము మండల అధ్యక్షులు నారమోని హరీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు, మహేష్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు

## ఎర్నేని ఆధ్వర్యంలో
# అంబరాన్నంటిన మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 20(సాక్ష్యం)** కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాల ప్రగతి భాగ్య విధాత ఉత్తమ్ అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ శకుంతల థియేటర్ వద్ద రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించి మాట్లాడారు. నాడు దేశ సేవ లో ఖ్యాతి గాంచిన సైనికుడు ఉత్తమ్ నేడు ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి జీవితాన్ని ప్రజల కు త్యాగం చేస్తున్నారన్నారు. ప్రజలే కుటుంబంగా భావించి దంపతులు ఇద్దరు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజల గుండె ల్లో నిలిచారని కొనియాడారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లోనే కాదు సూర్య చంద్రులు ఉన్నంత వరకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల పేరు రాష్ట్ర మొత్తం ఉంటుందన్నారు. ఉన్నత విద్యలు అభ్యసించి నేడు రాష్ట్రాన్ని దేశం లో ఆదర్శం గా నిలుపుతున్న అపర మేధావి ఉత్తమ్ అన్నారు. దేశ విదేశాలు పర్యటించి రాష్ట్ర గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిన అగ్ర నాయకుడు ఉత్తమ్ అన్నారు. భవంతుని ఆశీస్సులతో భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. కాగా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీగా నినాదాలు చేశారు. పట్టణం లో భారీ కట్ అవుట్ లు కట్టి ఉత్తమ్ జన్మ దినం పండుగ లా చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోనాయకులు అల్తాఫ్ హుస్సేన్ బండల్ కోటిరెడ్డి పాశం శీను తోట జ్యోతి నాగేంద్రమ్మ నేహా నాజ్ ఉప్పుగల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ఫయాజ్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు మైలార్శెట్టి భాస్కర్ ఒంటి పులి శ్రీనివాస్ లైటింగ్ ప్రసాద్ కాజా వేమూరి సతీష్ చందు నాగేశ్వరరావు నెమ్మది దేవమని ప్రకాష్ బాబు మాతంగి శైలజ కెజ్జమ్మ ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో
# మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి
### - బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



**దేవరకొండ: జూన్ 20 (సాక్ష్యం)** ప్రవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి, వాటిని వెంటనే నియంత్రించాలి బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు. శనివారం బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా. కృష్ణ మాట్లాడుతూ.... పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది, కానీ ప్రవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తునారు అని ఆయన ఆరోపించారు. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉ ంటుంది అని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటినికూడా వెంటనే పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, జమీర్ బాబా, పంది హరికృష్ణ, బత్తుల ఆంజనేయులు, కొర్ర రాజేష్, రాఖీ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి
# ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 20(సాక్ష్యం)** కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ మాజీ సభ్యురాలు ఒంటిపాక జానకి ఆధ్వర్యంలో మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవుల సమక్షంలో పెద్ద ఎత్తున శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు



అనంతరం పాస్టర్ యేసయ్య మాట్లాడుతు వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి కోదాడ,హుజూర్నగర్ రెండు యోజకవర్గాల్లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న తమ అభిమాన నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంపాటి పుల్లయ్య గుండెపంగు రమేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాంబాబు పాస్టర్లు రాజేష్ ప్రభుదాస్ సుధారాణి సైమన్ దీప్తి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన
# శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి









**- సొంత గ్రామానికి సేవ చేయడం అంటే కన్నతల్లికి సేవ చేయడమే**
**- పలు ప్రభుత్వ భవనాలను ఎంపీ చామల, ఎమ్మెల్యే వేముల, డైరీ చైర్మన్ అమిత్ రెడ్డిలతో కలిసి ప్రారంభించిన గుత్తా సుఖేందర్ రెడ్డి**

**చిట్యాల జూన్ 20 (సాక్ష్యం);** ప్రజా సేవయే తన ప్రథమ కర్తవ్యమని, పుట్టిన ఊరికి సేవ చేయడం కన్నతల్లికి సేవ చేయడంతో సమానమని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని, 10 లక్షలతో నిర్మించిన గ్రంధాలయం భవనాన్ని, అలాగే తన స్వగృహంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ జిల్లా అభివృద్ధి తన లక్ష్యమని, ఇందుకోసం తాను ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత తనదని, పిల్లలను బాధ్యతగా ప్రభుత్వ బడులకు పంపించాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కంటి, పళ్ళ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, గ్రామ ప్రజలకు వైద్య సేవలు చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు తన నివాసంలో నిర్వహిస్తున్న మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రోజుకు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, భోజన వసతి కల్పిస్తున్నామని, పేద ప్రజల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టిన తన తనయుడు గుత్తా అమిత్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీ, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, మండల ప్రత్యేక అధికారి వినోద్, ఇంచార్జ్ ఎంపీడీఓ మనోహర్, సింగల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, సర్పంచులు కాటం వెంకన్న,సాగర్ల యాదమ్మ యాదయ్య,ఆవుల సుందర్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,వనమా వెంకటేశ్వర్లు, అంతటి సత్తయ్య గౌడ్,కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు,పోలగొని స్వామి చెరుకుపల్లి సైదులు,డా ఈసం వెంకటేశ్వర్లు,డా సత్య నరేష్,ఐసిడిఎస్ సిడిపిఓ,లావణ్య,సూపర్ వైజర్ నకిరేకంటి సునీత స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి కొరత లేకుండా
## సకాలంలో యూరియా అందించాలి: దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ: జూన్ 20 (సాక్ష్యం)** రాబోయే వానకాలం (ఖరీఫ్) సాగు సీజన్ను దృష్టిలో ఉ ంచుకుని దేవరకొండ నియోజకవర్గంలోని రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు మరియు ఇతర వ్యవసాయ అవసరాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో ఎరువుల లభ్యత, నిల్వలు మరియు సరఫరా వ్యవస్థపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతాంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతులు సాగు పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అన్ని మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్), రైతు సేవా కేంద్రాలు మరియు ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల డీలర్ల వద్ద సరిపడా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎరువులను అక్రమంగా నిల్వ ఉంచడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాంటి అక్రమాలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల నిల్వలు, పంపిణీ మరియు విక్రయాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన
### - మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే లక్ష్యం కేఆర్ నాగరాజు

**పర్వతగిరి, జూన్ 20(సాక్ష్యం):** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం పర్వతగిరి మండలం









మాల్యా తండా గ్రామంలో గ్రామ సమాఖ్య సంఘ భవనం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి, కొబ్బరి కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం ద్వారా మహిళలకు మరింత భరోసా లభిస్తుందని తెలిపారు. ఇక్కడ నిర్వహించే స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తారని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, మాజీ జడ్పీటీసీ బానోత్ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ హేము, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఆధ్వర్యంలో
# మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 20,( సాక్ష్యం)** కోదాడలో గుడిబండ రోడ్డు నందు బేతేలు గాస్పెల్ చర్చి ఆవరణలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కొరకు ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. రెవరెండ్ డాక్టర్ కే.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో , ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ పట్టణ అధ్యక్షులు రెవరెండ్ పాస్టర్ సైమన్, బ్రదర్. రామారావు, సెక్రెటరీ కోర్నలి, కోదాడ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రమేశ్ , వర్కింగ్ చైర్మన్ పాస్టర్ శ్రీనివాసగౌడ, చీఫ్ కోర్డినేటర్ పాస్టర్. రూఫాస్ నాయాక్ . బిషప్, శామ్యూల్ యూత్ నియోజక వర్గ ప్రెసిడెంట్. పాస్టర్ సురేష్ , ట్రెజరర్ పాస్టర్. పాల్ చారి మరియు వివిధ మండలాల అధ్యక్షులు, కోదాడ, పాస్టర్ ఏసుబాబు, నడిగూడెం పాస్టర్ గబ్రీల్ , చిలుకూరు, పాస్టర్ అబ్రాహాము, కోదాడ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, జోసెఫ్ రాజు , సెక్రెటరీ ఆమోసు జాన్పాల్, స్టీఫెన్ పాల్, సంతోష్ పాల్, కిషోర్, ఎనొష్ తదితరులు పాల్గొన్నారు

## కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో
# మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 20, (సాక్ష్యం)** కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో శనివారం మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ వంగవేటి రామారావు, రామాలయం వైస్ చైర్మన్ అన్నెం నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కన్నారెడ్డి, యర్రవరం గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్ పాల్గొన్నారు.

# కోదాడలో ఉత్తమ్ జన్మదిన వేడుకలు
### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ముదిరాజ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాష బోయిన భాస్కరరావు




**కోదాడ జూన్ 20, (సాక్ష్యం)** రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ బస్టాండ్ ఎదురుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ముదిరాజ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాష బోయిన భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని పేర్కొన్నారు. సాగునీటి రంగంలో మార్పులు తీసుకురావడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ, బద్దం భద్రారెడ్డి, హనుమంతరావు, పంది తిరుపయ్య, చీదెళ్ల హనుమంతరావు, కోటిరెడ్డి, బరపటి కోటేశ్వరరావు, రామారావు, నర్సింహారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# ఆఫ్ఘన్‌పై భారత్ భారీ విజయం..

## 9 వికెట్ల తేడాతో ఆఫ్ఘన్ చిత్తు.. 3-0తో భారత్ సిరీస్ క్లీన్ స్వీప్

చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో జరిగిన 3వ వాణ×లో భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అఫ్గానిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నా, ప్రసీధ్ కృష్ణ అద్భుత బౌలింగ్‌తో వారిని 218 పరుగులకు ఆలౌట్ చేసింది. భారత్ లక్ష్యాన్ని 28.4 ఓవర్లలోనే 224/1తో చేజ్ చేసి 9 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌ను 3-0తో ముగించింది. ఇది అఫ్గానిస్తాన్‌పై భారత్ బలమైన ప్రదర్శనను మరోసారి నిరూపించింది. మ్యాచ్ ప్రారంభంలో అఫ్గానిస్తాన్ బ్యాటింగ్ దుర్వినియోగమైంది. ప్రసీధ్ కృష్ణ మొదటి ఓవర్‌లోనే రహ్మానుల్లా గుర్బాజ్‌ను (5) ఔట్ చేశాడు. రోహిత్ శర్మ స్లిప్‌లో అద్భుత క్యాచులు పట్టి మూడు వికెట్లు సహకరించాడు. ఇబ్రాహిం జాద్రాన్ (11), రహ్మత్ షా (5), దర్విష్ రసూలి త్వరగా పెవిలియన్ చేరారు. అఫ్గానిస్తాన్ 9.2 ఓవర్లలో 36/4కి కుప్పకూలింది. ఈ సమయంలో కెప్టెన్ హష్మతుల్లా షాహిది మరియు అజ్మతుల్లా ఒమర్జాయ్ భాగస్వామ్యం కీలకమైంది. ఒమర్జాయ్ అర్ధ శతకం (50) సాధించగా, షాహిది తన మైడెన్ వన్డే సెంచరీ (102 బాల్స్‌లో 102 పరుగులు, 13 ఫోర్లు, 1 సిక్స్)తో జట్టును 218 వరకు తీసుకెళ్లాడు. ప్రసీధ్ కృష్ణ 8.2 ఓవర్లలో 23 పరుగులకు 5 వికెట్లు సాధించి మ్యాచ్‌ను తన వశం చేసుకున్నాడు. ఇతర బౌలర్లు కూడా సహకరించారు. ఛేజింగ్‌లో భారత్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతంగా ఆడారు.

రోహిత్ 79 పరుగులు చేసి ఔట్ అయ్యాడు కానీ జైస్వాల్ సెంచరీ సాధించి అజేయంగా నిలిచాడు. భారత్ 28.4 ఓవర్లలో 224/1తో లక్ష్యం చేరుకుంది. ఈ విజయంతో భారత్ వాణ× సిరీస్‌ను 3-0తో గెలిచి ఆధిపత్యం చాటింది.

శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో జట్టు డెప్త్‌ను ప్రదర్శించింది. నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దుబే, ప్రసీధ్ కృష్ణ వంటి ఆటగాళ్లు అవకాశాలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సిరీస్ భారత్ క్రికెట్ బలాన్ని మరోసారి హైలైట్ చేసింది. అఫ్గానిస్తాన్ షాహిది సెంచరీతో పోరాడినా, బౌలింగ్ బలహీనతలు వారిని ఓడించాయి. చెన్నై పిచ్ స్పిన్, పేస్‌కు సపోర్టు ఇచ్చింది. భారత్ బౌలర్లు డెత్ ఓవర్లలో కూడా నియంత్రణ కాపాడారు. ఈ మ్యాచ్ యువ ఆటగాళ్ల అవకాశాలు, జట్టు డెప్త్‌ను చూపించింది. క్రికెట్ ప్రేమికులు ఈ విజయాన్ని సంబరాలతో జరుపుకుంటున్నారు. భారత్ ఈ సిరీస్ గెలుపుతో 2027 ప్రపంచ కప్ సన్నాహాలను మరింత బలోపేతం చేసుకుంది. అఫ్గానిస్తాన్ తమ అనుభవాన్ని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉంది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ భాగస్వామ్యం, ప్రసీధ్ బౌలింగ్ మరపురాని ముద్ర వేశాయి. ఈ మ్యాచ్ క్రికెట్ అభిమానులకు ఉత్కంఠభరితమైనదిగా మారింది. ఈ విజయం భారత్ క్రికెట్ భవిష్యత్తును ఉజ్వలంగా చూపిస్తుంది. యువ ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గ్రేట్. అఫ్గానిస్తాన్ జట్టు కూడా తమ సామర్థ్యాలను మెరుగుపరచుకుని భవిష్యత్ మ్యాచ్‌లలో మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని కోరుకుందాం. మొత్తం సిరీస్ భారత్ ఆధిపత్యంతో ముగిసింది.

## ప్రక్షాళన దిశగా ఢిల్లీ క్యాపిటల్స్

ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ చేరలేకపోయిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో భారీ ప్రక్షాళన మొదలైంది. ఐపీఎల్ 2027 కోసం భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించేందుకు డీసీ చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం కోచింగ్ స్టాఫ్‌లో ఉన్న వేణుగోపాల్ రావు, హేమంగ్ బదానీ, మునాఫ్ పటేల్‌లను తప్పించనుంది. మరోవైపు, లక్నో సూపర్ జెయింట్స్ నుంచి రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తెచ్చుకుని, అతడికి బదులుగా కుల్‌దీప్ యాదవ్‌ను ట్రేడ్ చేసేందుకు కూడా ఢిల్లీ పావులు కదుపుతోంది!ఐపీఎల్ 2026లో పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో భారీ ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా కోచింగ్ స్టాఫ్ విషయంలో ఆ ఫ్రాంఛైజీ కీలక నిర్ణయం తీసుకుంటోంది. గత సీజన్‌లో 14 పాయింట్లతో ఆరో ప్లేసులో నిలిచింది డీసీ. ఈ నేపథ్యంలో కోచింగ్ బృందంలో సమూల మార్పులు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. వేణుగోపాల్ రావు, హేమంగ్ బదానీ, మునాఫ్ పటేల్‌ను తప్పించనున్నట్లు తెలుస్తోంది. భారత మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్‌ను బ్యాటింగ్ కోచ్‌గా తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఐపీఎల్ 2027 కోసం ఫ్రాంఛైజీకి బ్యాటింగ్ కోచ్‌గా ఉండాలని డీసీ.. యువరాజ్‌ను సంప్రదించిందట. అందుకు యువీ కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే సీజన్‌లో అతడు ఢిల్లీ క్యాపిటల్స్ కోచింగ్ స్టాఫ్‌లో కనిపించే అవకాశం ఉంది. హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్‌లుగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై ఢిల్లీ క్యాపిటల్స్ ప్రస్తుతం ఫోకస్ పెట్టింది.కాగా టీమిండియా... టీ20 ప్రపంచకప్ 2007, వన్డే ప్రపంచకప్ 2011 గెలవడంలో యువీ కీలక పాత్ర పోషించాడు. ఈ రెండు టోర్నీల్లోనూ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అంతేకాకుండా ప్రస్తుతం భారత వన్డే, టెస్ట్ జట్టు సారథి శుభ్‌మన్ గిల్.. ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా ఉన్న అభిషేక్ శర్మకు సైతం మెంటార్‌గా ఉన్నాడు. పేలవ ఫామ్‌లో ఉన్నప్పుడు రిషభ్ పంత్ సైతం యువీ సలహాలు తీసుకున్నవాడే. ఇలా పలువురు క్రికెటర్ల ఆట మెరుగవ్వడంలో కీలకపాత్ర పోషించిన యువీ సేవలు వినియోగించుకోవాలని డీసీ భావిస్తోంది. అంతేకాకుండా సౌరవ్ గంగూలీకి సైతం కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇక ఆటగాళ్ల విషయంలోనూ డీసీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకోవాలని పావులు కదుపుతోంది. పంత్.. ఐపీఎల్ 2024 సీజన్ తర్వాత డీసీని వీడాడు. ఆపై జరిగిన వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్లకు పంత్‌ను తీసుకుంది. కానీ గత రెండు సీజన్లలో అతడు సారథిగా, ఆటగాడిగా విఫలమయ్యాడు. దీంతో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. దీంతో జట్టును వీడాలని అతడు డిసైడ్ అయ్యాడట. మరోవైపు పంత్‌ను జట్టులోకి తీసుని.. అతడికి బదులుగా కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు డీసీ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





## చెపాక్‌లో శతక్కొట్టిన జైస్వాల్..

చెన్నై వేదికగా శనివారం జరిగిన మూడో వన్డేలో అఫ్ఘానిస్థాన్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారత్, మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. తొలుత ప్రసిద్ధ్ కృష్ణ ధాటికి అఫ్ఘాన్ 218 పరుగులకే ఆలౌట్ కాగా, కెప్టెన్ షాహిదీ (102) సెంచరీతో రాణించాడు. అనంతరం 219 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం ఒక్క వికెట్ కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (110 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించగా, రోహిత్ శర్మ 79 పరుగులతో రాణించాడు.న్నై వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘాన్ కెప్టెన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ వేయడం.. అఫ్ఘాన్ బ్యాటర్లు షాట్లు కొట్టడం.. బంతి వెళ్లి నేరుగా రోహిత్ శర్మ చేతిలో పడటం. వరుసగా మూడు వికెట్లు ఇదే తరహాలో పడ్డాయి. రెహ్మనుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, రెహ్మత్ షా.. ముగ్గురు ప్రసిద్ధ్ బౌలింగ్‌లో రోహిత్ శర్మకు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యారు. డార్విష్ రసూల్ కూడా ఔట్ కావడంతో అఫ్ఘాన్.. 36/4తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ (102), అజ్మతుల్లా ఒమర్జాయ్ (50) ఆదుకున్నారు. కానీ వారిద్దరూ ఔట్ అయ్యాక అఫ్ఘాన్ కుప్పకూలింది. ప్రసిద్ధ్ కృష్ణ ఐదు వికెట్లు తీశాడు.అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత ఓపెనర్లు అఫ్ఘాన్ బౌలర్లు ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయారు. ఈ క్రమంలోనే రోహిత్, జైస్వాల్.. ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. తొలి వికెట్‌కు 137 బంతుల్లో 170 రన్స్ జోడించారు. 69 బంతుల్లో 79 రన్స్ చేసి రోహిత్ శర్మ ఔట్ అయినా.. జైస్వాల్ మాత్రం జోరు కొనసాగించాడు. ఈ క్రమంలోనే తన కెరీర్‌లో రెండో వన్డే సెంచరీ కొట్టాడు. సిక్సర్‌తో మ్యాచ్ ముగించాడు. 86 బంతుల్లో 110 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ 19 బంతుల్లో 20 రన్స్ చేసి నాటౌట్‌గా ఉన్నాడు.

## రోహిత్ శర్మ సహకారంతోనే సెంచరీ

### టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్

రోహిత్ శర్మ సహకారంతోనే సెంచరీ చేయగలిగానని టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అన్నాడు. బ్యాటింగ్ చేస్తున్నంత సేపు ప్రశ్నలతో విసిగించానని, రోహిత్ భయ్యా ఓపికగా తనకు సూచనలు ఇచ్చాడని తెలిపాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్(86 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 110 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. దాంతో ఈ



మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో టీమిండియా క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తన ఇన్నింగ్స్ గురించి మాట్లాడిన యశస్వి జైస్వాల్.. రోహిత్ శర్మ సూచనలతోనే ఈ శతకం సాధ్యమైందని చెప్పాడు. ఈ ఇన్నింగ్స్‌ను తాను ఎంతగానో ఆస్వాదించానని వెల్లడించాడు. 'ఈ ఇన్నింగ్స్‌ను నేను చాలా ఆస్వాదించాను. పవర్‌ప్లేలోనే నాకు కొన్ని పరుగులు వచ్చాయి. దాంతో ఆ జోరును కొనసాగిస్తూ చివరి వరకు క్రీజులో ఉండాలనుకున్నాను. అందుకే ఈ ఇన్నింగ్స్‌ను చాలా ఎంజాయ్ చేశాను. నేను నా విధానంపై, నా నియంత్రణలో ఉన్న విషయంపై మాత్రమే ఫోకస్ పెడుతాను. నా సాయశక్తులా కష్టపడటానికి ప్రయత్నిస్తాను. మా సపోర్ట్ స్టాఫ్ నుంచి కూడా నాకు మద్దతు లభిస్తుంది. సపోర్ట్ స్టాఫ్‌తో నా కమ్యూనికేషన్ చాలా బాగుంటుంది. కాబట్టి ఏం జరుగుతుందో నాకు స్పష్టంగా తెలుస్తుంది. అందుకే నేను ఈ ఇన్నింగ్స్‌ను బాగా ఆస్వాదించాను. నాకు లభించిన మంచి ఆరంభాలను శతకాలుగా మల్చడం అదృష్టమనే చెప్పాలి. నాకు మంచి ఆరంభం లభిస్తే దాన్ని భారీ స్కోరుగా మార్చడానికే ప్రయత్నిస్తున్నాను. ఎందుకంటే స్పోర్ట్స్ , ముఖ్యంగా క్రికెట్‌లో మనకు కలిసి వచ్చిన రోజును పూర్తిగా ఉపయోగించుకోవాలి. నేను అదే చేయడానికి ప్రయత్నిస్తాను. ఎందుకంటే ఇటీవల నాకు ఒక అనుభవం ఎదురైంది.. నేను ఎంత ప్రయత్నించినా విషయాలు నాకు అనుకూలంగా జరగలేదు. కానీ ఈరోజు మాత్రం నేను చాలా పట్టుదలగా ఉన్నాను. ఎలాగైనా నా దృష్టిని కోల్పోకూడదని, స్ట్రైక్ రొటేట్ చేస్తూనే ఉండాలని అనుకున్నాను. క్రీజులో సెట్ అయిన తర్వాత, దాన్ని భారీ స్కోరుగా మార్చాలనుకున్నాను. రోహిత్ భయ్యా ఎల్లప్పుడూ నాకు సహాయం చేస్తారు. నేను ఆయనను ఎప్పుడూ చాలా ప్రశ్నలు అడుగుతుంటాను. ఆయన సూచనలను మ్యాచ్‌లో అమలు చేయడానికి ప్రయత్నిస్తాను. ఈరోజు కూడా నేను కొన్ని డాట్ బాల్స్ ఆడినప్పుడు.. 'ఇప్పుడు నేను ఏం చేయాలి?' అని ఆయనను అడిగాను. దానికి ఆయన 'స్ట్రైక్ రొటేట్ చేయడానికి ప్రయత్నించు. నీ ఇంటెంట్ మాత్రం మారకూడదు' అని చెప్పారు. నేను కూడా అదే ఇంటెంట్‌తో ఉంటూ స్ట్రైక్ రొటేట్ చేశాను. అది నాకు ఎంతగానో సహాయపడింది. ఆయనతో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని నేను ఎప్పుడూ ఆస్వాదిస్తాను. ఈ ఇన్నింగ్స్ చాలా అద్భుతంగా అనిపిస్తుంది.'అని యశస్వి జైస్వాల్ చెప్పుకొచ్చాడు.

## ఆస్ట్రేలియాపై అమెరికా విజయదుందుభి

ఫిఫా ప్రపంచకప్ 2026 ఆతిథ్య దేశాల్లో అమెరికా ఫుట్‌బాల్ జట్టు విజయదుందుభి



మోగించింది. శుక్రవారం జరిగిన గ్రూప్-డి పోరులో అమెరికా 2-0 గోల్స్ తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. ఈ విజయంతో టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. దీంతో అమెరికా నాకౌట్ దశకు అర్హత సాధించింది. అమెరికా జట్టు గ్రూప్ దశలో ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే నాకౌట్ బెర్త్‌ను ఖరారు చేసుకోవడం విశేషం. ఈ విజయంతో అమెరికా ఫుట్‌బాల్ చరిత్రలో 96 ఏళ్ల నాటి సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. 1929 ప్రపంచకప్ తర్వాత, అమెరికా జట్టు ఒకే ప్రపంచకప్‌లో మొదటి రెండు మ్యాచ్‌ల్లో వరుసగా విజయాలు సాధించడం ఇదే తొలిసారి కావడం విశేషం. సొంతగడ్డపై అభిమాన సందోహం మధ్య బరిలోకి దిగిన అమెరికా జట్టు ఆట ప్రారంభమైన మొదటి నిమిషం నుంచే ఆస్ట్రేలియాపై ఒత్తిడి పెంచింది. తమ మొదటి మ్యాచ్‌లో పరాగ్వేను 4-1తో చిత్తు చేసిన ఉత్సాహంతో ఉన్న అమెరికా ఆటగాళ్లు ఆస్ట్రేలియాపై ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. మ్యాచ్ ప్రారంభమైన కేవలం 11వ నిమిషంలోనే అమెరికాకు ఊహించని అదృష్టం కలిసివచ్చింది. అమెరికా స్టార్ ఆటగాడు ఫోలారిన్ బాలోగన్ ఆస్ట్రేలియా డిఫెండర్స్‌ను దాటుకొని బంతిని పెనాల్టీ ఏరియాలోకి తీసుకువెళ్లాడు. అక్కడి నుంచి అతను గోల్ పోస్ట్ వైపు కొట్టిన బాల్‌ను అడ్డుకునే క్రమంలో ఆస్ట్రేలియా డిఫెండర్ కేమరాన్ బర్గెస్ పొరపాటు చేశాడు. బంతిని ప్రమాదవశాత్తూ తన సొంత గోల్ పోస్ట్‌లోకి నెట్టేశాడు. దీనితో అమెరికాకు ఖాతాలో ఒక గోల్ పడింది. యూఎస్‌కు 1-0 ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా కోలుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, అమెరికా మిడ్‌ఫీల్డర్లు, డిఫెండర్లు ప్రత్యర్థి వ్యూహాలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. బంతిపై ఎక్కువ సమయం పట్టు సాధించినప్పటికీ, ఆస్ట్రేలియా జట్టు అమెరికా రక్షణ వలయాన్ని ఛేదించలేకపోయింది. ఫస్టాఫ్ ముగియడానికి కొన్ని నిమిషాల ముందు అమెరికా తన రెండో గోల్‌ను నమోదు చేసింది. దీంతో మొదటి సగం ముగిసేసరికే అమెరికా 2-0తో తిరుగులేని ఆధిక్యంలోకి దూసుకెళ్లి ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బతీసింది.ఇక సెకండాఫ్‌లో అమెరికా జట్టు దూకుడు కంటే డిఫెన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. మ్యాచ్‌ను పూర్తిగా తమ నియంత్రణలో ఉంచుకుంటూ, ఆస్ట్రేలియాకు ఎలాంటి గోల్ చేసే అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడింది. ఆస్ట్రేలియా మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి శతవిధాలా ప్రయత్నించినప్పటికీ, కనీసం ఒక్క గోల్ కూడా సాధించలేకపోయింది. నిర్ణీత సమయం ముగిసేసరికి అమెరికా 2-0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ ఓటమితో ఆస్ట్రేలియా పాయింట్ల పట్టికలో 3 పాయింట్లతో రెండో స్థానంలోనే నిలిచింది.

మరోవైపు ఫిఫా ప్రపంచకప్ 2026లో మొరాకో మిడ్‌ఫీల్డర్ ఇస్మాయిల్ సైబారీ సంచలనం సృష్టించాడు. శుక్రవారం జరిగిన గ్రూప్ దశ ఉత్కంఠ పోరులో స్కాట్లాండ్‌పై మ్యాచ్ ప్రారంభమైన కేవలం 70 సెకన్లలోనే సైబారీ అద్భుత గోల్ సాధించాడు.

2026 ఎడిషన్ ప్రపంచకప్‌లో నమోదైన అత్యంత వేగవంతమైన గోల్‌గా ఇది రికార్డు సృష్టించింది. అలాగే ఈ మ్యాచ్‌లో 1-0 తేడాతో మొరాకో విజయం సాధించింది.

ఇంతకుముందు సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో చెకియా దేశానికి చెందిన మిచల్ సాడిలెక్ 5 నిమిషాల 7 సెకన్లలో కొట్టిన గోల్ పేరిట ఉన్న రికార్డును సైబారీ ఇప్పుడు బద్దలు కొట్టాడు. మ్యాచ్ ప్రారంభమైన వెంటనే స్కాట్లాండ్ రక్షణ శ్రేణిని ఛేధించి సైబారీ మెరుపు వేగంతో సాధించిన ఈ గోల్‌తో సైబారీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. తన కెరీర్‌లో ఆడిన మొదటి రెండు ఫిఫా ప్రపంచకప్ మ్యాచ్‌ల్లోనూ వరుసగా గోల్స్ సాధించిన రెండో ఆఫ్రికన్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఈ ఘనతను ఈజిప్ట్ ఫుట్‌బాల్ లెజెండ్ మొహమ్మద్ సలాహ్ మాత్రమే సాధించగా, ఇప్పుడు సైబారీ ఆ క్లబ్‌లో చేరాడు. ప్రపంచకప్ చరిత్రలో మొరాకో దేశం తరఫున నమోదైన అత్యంత వేగవంతమైన గోల్ ఇదే కావడం విశేషం. అలాగే ఆఫ్రికా ఖండం మొత్తం మీద ఇది రెండో అత్యంత వేగవంతమైన గోల్. ఈ జాబితాలో ఘనా ఆటగాడు అసామోవా గ్యాన్ (2006లో చెక్ రిపబ్లిక్‌పై కొట్టిన గోల్) మొదటి స్థానంలో ఉన్నాడు. అయితే ప్రపంచకప్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన గోల్ రికార్డు మాత్రం తుర్కియే చెందిన హకాన్ సుకుర్ (2002లో సౌత్ కొరియాపై 11 సెకన్లలో కొట్టిన గోల్) పేరిట చెక్కుచెదరకుండా ఉంది.

## పరాగ్వే ప్లేయర్‌కు రెడ్ కార్డ్..

2026 ఫిఫా ప్రపంచ కప్ మ్యాచ్‌లో పరాగ్వే, టర్కీ జట్ల మధ్య జరిగిన పోరులో ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో ప్రత్యర్థి ఆటగాడిని దూషించాడనే ఆరోపణలతో పరాగ్వే స్టార్ ప్లేయర్ మిగ్యుల్ అల్మిరాన్రె డ్ కార్డ్ అందుకుని మైదానం వీడాల్సి వచ్చింది. కెమెరాలకు చిక్కకుండా ఉండేందుకు అతడు చేత్తో నోరు మూసుకుని మాట్లాడినప్పటికీ.. వీడియో అసిస్టెంట్ రెఫరీ టెక్నాలజీ అతడిని పట్టించేసింది. సాధారణంగా ఫుట్‌బాల్ మైదానంలో ఆటగాళ్లు తమ వ్యూహాలు ప్రత్యర్థులకు లేదా కెమెరాలకు తెలియకుండా ఉండటానికి, అలాగే 'లిప్ రీడింగ్' (నోటి కదలికలను బట్టి మాటలను గుర్తించడం) చేయకుండా అడ్డుకోవడానికి చేతులను నోటికి అడ్డంగా పెట్టుకుని మాట్లాడుతుంటారు. టర్కీతో జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో మిగ్యుల్ అల్మిరాన్ కూడా ఇదే ట్రిక్ ఉపయోగించాడు. మ్యాచ్ మధ్యలో ప్రత్యర్థి ఆటగాడితో తీవ్ర వాగ్వాదానికి దిగిన అల్మిరాన్, చేత్తో నోరు మూసుకుని అసభ్య పదజాలంతో దూషించాడు. తాను కెమెరాలకు చిక్కలేదని అతడు భావించినప్పటికీ, మైదానంలో ఉన్న రెఫరీ మరియు వీఏఆర్ అధికారులు దీనిని తీవ్రంగా పరిగణించారు.



## 14000 పరుగుల క్లబ్‌లోకి జో రూట్

న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (15,921) తర్వాత ఈ అరుదైన ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రూట్ రికార్డులకెక్కాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో అతడు ఈ ఫీట్ సాధించాడు.



ప్రస్తుతం 35 ఏళ్ల జో రూట్, సచిన్ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టడానికి మరో 1,921 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ .. టెస్టుల్లో 14,000 పరుగుల మైలురాయిని చేరాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రెండు పరుగులు చేయడం ద్వారా అతడు ఈ ఫీట్ సాధించాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన రెండో క్రికెటర్‌గా అతడు నిలిచాడు. ఈ క్రమంలోనే టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన వ్యక్తిగా ఉన్న సచిన్ టెండూల్కర్ రికార్డుకు రూట్ చేరువయ్యాడు. సుమారుగా మరో 1800ం రన్స్ చేస్తే.. రెడ్ బాల్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌గా రూట్ అవతరిస్తాడు.టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌ల జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు తన టెస్ట్ కెరీర్‌లో 15,921 పరుగులు సాధించాడు. సచిన్ 2010లో ఈ ఫీట్ సాధించాడు. అయితే ఈ రికార్డు ఎప్పటికీ చెరిగిపోదని అంతా భావించారు. టెస్ట్ క్రికెట్‌కు ఆసక్తి తగ్గుతున్న ప్రస్తుత రోజుల్లో సచిన్ రికార్డు చెక్కు చెదరకుండా ఉంటుందనే విశ్లేషణలు వినిపించాయి. కానీ రెడ్ బాల్ క్రికెట్ అంటే ఆసక్తిచూపించే ఇంగ్లాండ్‌లో పుట్టిన జో రూట్.. ఈ ఫార్మాట్‌కు ప్రాణం పోస్తున్నాడు. పరుగుల వరద పారిస్తూ.. సచిన్ రికార్డును డేంజర్‌లో పెట్టాడు. 35 ఏళ్ల జో రూట్.. సచిన్ రికార్డు బద్దలు కొట్టేందుకు 1921 పరుగుల దూరంలో ఉన్నాడు.విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో 9230 పరుగులు సాధించాడు. కేన్ విలియమ్సన్ 9515 పరుగులు స్కోరు చేశాడు.

సాక్ష్యం



# దిగ్ధర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి చేతుల మీదుగా "హ్రీం" మూవీ టీజర్ లాంఛ్

పవన్ తాతా, చమిందవర్మ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న సినిమా "హ్రీం". ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీమతి సుజాత మల్లాల సమర్పణలో శివ మల్లాల నిర్మిస్తున్నారు. హారర్, మిస్టికల్ థ్రిల్లర్ స్టోరీతో దర్శకుడు రాజేష్ రావూరి రూపొందిస్తున్నారు. ఈ రోజు "హ్రీం" సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. దిగ్ధర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి చేతుల మీదుగా ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అచ్చిరెడ్డి మాట్లాడుతూ – హ్రీం మూవీ టీజర్ చాలా బాగుంది. నిర్మాతగా శివ మల్లాల ప్యాషన్ తెలుస్తోంది. ఆయన ప్రొడ్యూసర్ గా మంచి పేరు తెచ్చుకుని మరిన్ని పెద్ద చిత్రాలు నిర్మించాలి. హీరోయిన్ చమింద వర్మకు ఈ సినిమాతో పేరు రావాలి. అలాగే హీరో పవన్ కు కూడా ఆల్ ది బెస్ట్. రాజీవ్ కనకాల హీరో కావాల్సినవాడు. క్యారెక్టర్ యాక్టర్ గా ఇప్పుడు ఇండస్ట్రీకి మోస్ట్ వాంటెడ్ గా మారాడు. తనికెళ్ల భరణి గారు కూడా ఒక మంచి ఇంపార్టెంట్ రోల్ చేశారు. ఇలాంటి అనుభవజ్ఞులైన నటులు ఈ సినిమాలో మనల్ని భయపెడుతూ ఎంటర్ టైన్ చేయబోతున్నారు. డైరెక్టర్ రాజేష్ రావూరి హ్రీం చిత్రంతో విజయాన్ని అందుకోవాలి. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ – హ్రీం అనే మంచి చిత్రాన్ని శివ మల్లాల నిర్మించడం



సంతోషంగా ఉంది. టీజర్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాకు పేరు హ్రీం అయినా క్రీమ్ లా అనిపిస్తోంది. హీరోయిన్ చమింద వర్మ చాలా బాగా పర్ ఫార్మ్ చేసింది. రాజీవ్ కనకాల, బెనర్జీ, తనికెళ్ల భరణి..ఇలా కాస్టింగ్ అంతా బాగున్నారు. ఈ సినిమా త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారు. ఎప్పుడు వచ్చినా ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ శివ మల్లాల మాట్లాడుతూ – దాదాపు 25 ఏళ్లుగా జర్నలిజం కెరీర్ కొనసాగిస్తున్నాను. ఇప్పుడు ప్రొడ్యూసర్ గా మీ ముందుకు వస్తున్నాను. ఈ మొత్తం జర్నీలో నాకు మీడియా ఫ్రెండ్స్, ఫ్యామిలీ ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్, తండ్రి లాంటి ప్రభు గారు..వీళ్లంతా నాకు సపోర్ట్ గా నిలిచి ప్రోత్సహించారు. నాకు అవకాశాలు వెతుక్కుంటూ రాలేదు. నేనే అవకాశాలు వెతుక్కుంటూ వెళ్లాను. అవకాశం వచ్చినప్పుడు ధైర్యంగా అడుగేశాను. నేను కిందపడినా ఎంత లోతుకు పడతాను అని ఆలోచించే రిస్క్ చేశాను. క్రిటిక్ గా రివ్యూలు చెప్పేప్పుడు కూడా ఇండస్ట్రీ మనది అనే ఆలోచించాను. నెగిటివ్ చెప్పడం ఈజీ. కానీ ఆ మూవీ కోసం టీమ్ ఎంత కష్టపడతారో నాకు తెలుసు.

సినిమా అంటే సమష్టి కృషి. మనం ప్యాషనేట్ గా ఉంటే సినిమాకు వచ్చే ఏ అడ్డంకి అయినా దాటడం సులువే. ఈ సినిమా నిర్మించే క్రమంలో నాకు మా టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. ప్రొడ్యూసర్ గా ఎంకరేజ్ చేశారు. డైరెక్టర్ రాజేష్ కర్ణపిశాచి అనే కథ చెప్పాడు. ఆ కథ విన్నప్పుడు అందులోని కోర్ పాయింట్ నాకు బాగా నచ్చింది. ఈ కథ గురించి నా ఫ్రెండ్స్ శ్రీనివాస్, సతీష్, శైలజ గారికి చెప్పాను. వాళ్లు కూడా ఈ కథ విని క్యూరియస్ గా ఫీలయ్యారు. ఇందాక స్క్రీన్ మీద ప్లే చేసిన 2 నిమిషాల వీడియో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లేందుకు కారణం. డైరెక్టర్ రాజేష్, డీవోపీ అరవింద్ 5 నిమిషాల డెమో షూట్ చేసుకుని వచ్చారు. ఆ డెమోను చెన్నైలో ఉండే నా స్నేహితుడైన సత్య సినిమా ప్రొడ్యూసర్ కు పంపాను. ఆయన చూసి ఈ డెమోకు ఎంత ఖర్చయ్యింది అన్నారు. రూపాయి కూడా ఖర్చు కాలేదు అని చెబితే సర్ ప్రైజ్ అయ్యాడు. ఇలాంటి టీమ్ బడ్జెట్ లో మంచి సినిమా చేయగలరు అని అప్రిషియేట్ చేశాడు. మా డైరెక్టర్, డీవోపీ గెరిల్లా టైప్ లో షూట్ చేసి మంచి ఔట్ పుట్ ఇస్తామని చెప్పడంతో నేను ఈ ప్రాజెక్ట్ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చాను. రాజీవ్ కనకాల, బెనర్జీ గారు, భద్రమ్..ఇలా చాలా మంది సపోర్ట్ చేయడం వల్లే కాంపాక్ట్ బడ్జెట్ లో ఈ సినిమా చేయగలిగాం. వీళ్లంతా దాదాపు 150 కిలోమీటర్లు జర్నీ చేసి మా మూవీ షూటింగ్ లో పాల్గొన్నారు. వరంగల్ దగ్గర పెద పెండ్యాల అనే ఊరిలో షూటింగ్ చేశాం. ఆ ఊరి ప్రజలు కూడా చాలా సహకరించారు. ఇదంతా నేను కాబట్టి అయ్యింది, వేరే ప్రొడ్యూసర్ అయ్యింటే చాలా ఖర్చయ్యేది. సినిమాలో 20 నిమిషాల గ్రాఫిక్స్ ఉన్నాయంటే అర్థం చేసుకోండి. హీరోయిన్ చమింద వర్మ దుబాయ్ నుంచి వచ్చి మా సినిమా కోసం ఏమాత్రం రెమ్యునరేషన్ ఆశించకుండా నటించింది. ఆమె ఈ సినిమాలో ఎంతో తపనతో యాక్ట్ చేసింది. ఆమెకు ఆమె మదర్ శైలజ గారికి థ్యాంక్స్. పవన్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. మన మీడియా నుంచి వచ్చిన పర్సన్ పవన్. అతను మన జర్నలిస్ట్స్ అసోసియేషన్ లో మెంబర్. ఇకపై యాక్టర్ గా అతని జర్నీ బాగుండాలని కోరుకుంటున్నా. అన్నారు

## 'చిన్న సినిమాలపై పెద్ద కుట్ర జరుగుతోంది'

### నటుడు, దర్శకుడు షెరాజ్ మెహదీ

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమలో చిన్న బడ్జెట్ సినిమాలపై ఇండస్ట్రీలో పెద్ద కుట్ర జరుగుతోందని దర్శకుడు, నటుడు షెరాజ్ మెహదీ ఆరోపించారు. తన చిత్రం 'ఓ అందాల రాక్షసి' విడుదల, రీ-రిలీజ్ సమయంలో ఎదురైన ఇబ్బందులపై ఫిల్మ్ చాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నా సినిమా మీద మాత్రమే కాదు లో-బడ్జెట్ సినిమాల నిర్మాతలకు అన్యాయం చేస్తున్నారు. చిన్న సినిమాలకు థియేటర్లు ఇస్తామని హామీ ఇచ్చి చివరి నిమిషంలో వెనక్కి తీసుకుంటున్నారని షెరాజ్




ఆరోపించారు. థియేటర్ల కేటాయింపు వ్యవస్థలో రాజకీయాలు పనిచేస్తున్నాయని, దీనివల్ల చిన్న చిత్రాలు నష్టపోతున్నాయని తెలిపారు. హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో చిన్న చిత్రాలకు పరిమిత సంఖ్యలో మాత్రమే షోలు ఇస్తున్నారని, అవి కూడా ప్రేక్షకులు తక్కువగా వచ్చే సమయాల్లో కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల సినిమాలు ప్రేక్షకుల దృష్టికి చేరకముందే విఫలమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. థియేటర్లతో పాటు ఆడియో రైట్స్, శాటిలైట్ హక్కులు, ఓటీటీ ప్లాట్‌ఫార్ములు, ఓవర్సీస్ మార్కెట్ వంటి అన్ని విభాగాల్లోనూ చిన్న సినిమాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. కొత్త దర్శకులు, నిర్మాతలకు అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓ అందాల రాక్షసి' సినిమా చాలా బాగా వచ్చిందని ప్రివ్యూ చూసిన ప్రతి ఒక్కరూ చెప్పారు. అంత హిట్ సినిమాను కూడా ఇండస్ట్రీ పెద్దలు రానివ్వడం లేదు. ఈ సమస్యపై ఫిల్మ్ చాంబర్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాలేదన్నారు. భరత్ భూషణ్ గారు తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. థియేటర్ల కేటాయింపులో జరిగిన అన్యాయంపై పీవీఆర్, ఐనాక్స్, ఏషియన్ సినిమాస్ సంస్థలకు లీగల్ నోటీసులు పంపినట్లు వెల్లడించారు. మొదటి విడుదల సమయంలో సరైన అవకాశాలు లభించి ఉంటే రీ-రిలీజ్ అవసరం వచ్చేది కాదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో సినిమాలకు సబ్సిడీలు అందుతున్నాయని, తెలుగు రాష్ట్రాల్లో కూడా చిన్న చిత్రాలకు ప్రత్యేక ప్రోత్సాహక విధానాలు తీసుకురావాలని షెరాజ్ కోరారు. ఇండస్ట్రీలో సమస్యలు ఉన్నప్పటికీ చాలామంది భయంతో బహిరంగంగా మాట్లాడడం లేదని, తాను మాత్రం నిజం కోసం పోరాడుతున్నానని షెరాజ్ తెలిపారు. పరిస్థితులు మారకపోతే తెలుగు చిత్ర పరిశ్రమను విడిచి ఇతర భాషా పరిశ్రమల్లో పనిచేయాలనే ఆలోచన కూడా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## విజయవంతంగా రెండో వారంలోకి 'పోలీస్ కంప్లైంట్' చిత్రం

హారర్ థ్రిల్లర్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం విజయవం



తంగా రెండో వారంలోకి అడుగుపెట్టింది. సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా నిర్మించారు. 'అఘోర', 'పౌరుషం', 'ఆప్త', 'దండు', 'రాఘవరెడ్డి', 'ఆదిపర్వం' వంటి చిత్రాలతో క్రియేటివ్ డైరెక్టర్‌గా గుర్తింపు పొందిన సంజీవ్ మేగోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వివాదాల నడుమ విడుదలైన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం అన్ని కేంద్రాల్లో రెండో వారంలోనూ విజయవంతంగా ప్రదర్శించబడుతోందని చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేసింది. ప్రేక్షకుల ఆదరణతో పలు ప్రాంతాల్లో థియేటర్ల సంఖ్యను కూడా పెంచినట్లు నిర్మాత బాలకృష్ణ మహారాణా తెలిపారు. ముఖ్యంగా దివంగత సూపర్ స్టార్ కృష్ణపై ప్రత్యేకంగా రూపొందించిన స్పెషల్ సాంగ్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే విభిన్న కాన్సెప్ట్ ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు హారర్ థ్రిల్లర్ అంశాలను జోడించామని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ప్రేక్షకులకు మునుపెన్నడూ చూడని కొత్త అనుభూతిని అందించేలా కథను మలిచామని, పాత్రల రూపకల్పన కూడా ప్రత్యేకంగా ఉండటంతో అన్ని వర్గాల ప్రేక్షకులను సినిమా అలరిస్తోందని ఆయన అన్నారు. యాక్షన్, కామెడీ, రొమాన్స్, థ్రిల్లర్ అంశాల సమ్మేళనంగా రూపొందిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, కృతివర్మ, ప్రీతీ సుందర్, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్, దిల్ రమేష్, సత్తెన్న, విజయభాస్కర్, మధు నంబియార్, అనిల్ రాజ్, శ్రీహర్ష, దేవేందర్, పుష్పారామ్, డీఎస్పీ తదితరులు నటించారు. దాదాపు 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో ఎస్.ఎన్. హరీష్ సొండెకొప్ప సినిమాటోగ్రఫీ, డ్రాగన్ ప్రకాష్–రవి తేజ రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయని చిత్ర బృందం తెలిపింది. విభిన్నమైన కథా నేపథ్యం, బలమైన నటీనటుల సమాహారం, థ్రిల్లింగ్ అంశాలు ఈ చిత్ర విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని దర్శకుడు సంజీవ్ మేగోటి పేర్కొన్నారు.



## మకుటం' నుంచి విశాల్ పాడిన 'రైజ్ ఆఫ్ లింగా' పాట విడుదల

వెర్సటైల్ హీరో విశాల్ ప్రస్తుతం 'మకుటం' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ మూవీతో విశాల్ దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ ప్రాజెక్ట్‌కి రవి అరుసు కథను అందించారు. విశాల్ 35వ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న ఈ 'మకుటం'ని సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రంగా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. విశాల్ సరసన ఈ చిత్రంలో అంజలి, దుషార విజయన్ నటిస్తున్నారు. ఇప్పటి వరకు 'మకుటం' నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, హీరోయిన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. విశాల్ ఈ చిత్రంలో మూడు డిఫరెంట్ లుక్స్, షేడ్స్‌లో కనిపించబోతోన్నారు. తాజాగా విశాల్ ఈ సినిమాలో లింగా అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతోన్నారు. ఈ మేరకు 'రైజ్ ఆఫ్ లింగా' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటను చూస్తుంటే సినిమాలో హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతోన్నట్టుగా తెలుస్తోంది. 'రైజ్ ఆఫ్ లింగా' పాటని విశాల్, జీవీ ప్రకాష్ సంయుక్తంగా ఆలపించారు. ఇక ఈ పాట ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా రికార్డులు క్రియేట్ చేసేలా కనిపిస్తోంది. జూలైలో మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని టీం ప్లాన్ చేస్తోంది. 'మకుటం' మూవీకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు.

## కామ్రేడ్ కళ్యాణ్' చాలా మంచి ఎంటర్‌టైనర్

భిన్నమైన కథలు, ఎంటర్‌టైనింగ్ పెర్ఫార్మెన్స్ తో అలరిస్తున్న 'కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' శ్రీ విష్ణు, సరికొత్త నేపథ్యంతో కూడిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో, కోన వెంకట్ సమర్పణలో, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ LLP బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన లభించింది. 1992 నాటి ఆంధ్ర–ఒడిశా సరిహద్దు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఇందులో మహిమ నంబియార్ కథానాయికగా నటిస్తోంది. చిత్ర బృందం ఈ రోజు ఈ సినిమాలోని మొదటి పాట 'ఒరియా పిల్ల'ను లాంచ్ చేశారు. ఈ పాట 'కామ్రేడ్ కళ్యాణ్'లోని రొమాంటిక్ వరల్డ్ ని పరిచయం చేస్తూ, ఒక సున్నితమైన ప్రేమకథను ప్రజెంట్ చేసింది. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ మెలోడీ, ఆకట్టుకునే ట్యూన్‌తో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలను పలికించింది. వింటేజ్ మాధుర్యాన్ని గుర్తు చేసే ఈ గీతానికి సిద్ శ్రీరామ్ తన మంత్రముగ్ధం చేసే వాయిస్ తో ప్రాణం పోశారు. ప్రేమలో మొదటిసారి కలిగే ఆనందం, అమాయకత్వం ఆయన తన స్వరంతో అద్భుతంగా పలికించారు. భాస్కరభట్ల అందించిన సాహిత్యం ఓ ఒరియా యువతిపై ప్రేమలో పడిన యువకుడి భావాలను ఎంతో అందంగా ఆవిష్కరించింది. సహజంగా ప్రవహించే పదాలు పాటలోని మృదుత్వాన్ని మరింత పెంచి వెంటనే లిజనర్స్ కు కనెక్ట్ అయ్యేలా చేస్తున్నాయి. విజువల్‌గా కూడా ఈ పాట ఆకట్టుకుంటోంది. ప్రేమలో మునిగిపోయిన యువకుడిగా శ్రీవిష్ణు తన సహజమైన నటనతో మెప్పించగా, మహిమా నంబియార్ తన అందంతో, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. మధురమైన స్వరాలు, హృదయాన్ని తాకే సాహిత్యం, సిద్ శ్రీరామ్ గానం, అందమైన విజువల్స్ కలిసి 'ఒరియా పిల్ల'ను ఒక చార్ట్‌బస్టర్‌గా నిలిపాయి. ఈ పాటతో 'కామ్రేడ్ కళ్యాణ్'పై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక



పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ ఛాయాగ్రహణం అందించగా, విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూర్చారు. చోటా కె. ప్రసాద్ ఎడిటర్. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది ఒక పీరియడ్ సినిమా. 90 లో జరిగిన ఒక సంఘటనలు ఆధారంగా తీసుకుని, దానికి ఫిక్షన్ జోడించి కోన వెంకట్ గారు ఒక అద్భుతమైన కథతో నా దగ్గరకు వచ్చారు. ఈ సినిమాకు అద్భుతమైన టెక్నీషియన్లు పనిచేశారు. స్క్రిప్ట్ అద్భుతంగా వచ్చిన తర్వాతే షూటింగ్ ప్రారంభించాం. చిత్రీకరణలో ఎక్కువ భాగం అడవుల్లో, గ్రామీణ ప్రాంతాల్లో జరిగింది. షూటింగ్ సమయంలో చాలా ఎంజాయ్ చేశాం. నాతో పాటు సుదర్శన్ గారు, సత్య గారు, బ్రహ్మాజీ గారు, రఘుబాబు గారు సహా అందరూ చాలా సరదాగా పనిచేశాం. విజయ్ బుల్గానిన్ చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. సినిమాలోని నాలుగు పాటలు కూడా చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందరూ సులభంగా పాడుకునేలా, గుర్తుపెట్టుకునేలా ఉన్నాయి. భాస్కరభట్ల గారి సాహిత్యం ఎంతో క్యాచీగా ఉంటుంది. శ్రీకాంత్ గారితో చేసిన ప్రతి సినిమా విజయవంతమైంది. షైన్ టామ్ చాకో గారు చాలా ఎనర్జీ వున్న యాక్టర్. ఈ సినిమాకి ఆయన సహకారం చాలా పెద్ద ప్లస్ అయింది. ఆయన వల్ల ఎన్నో అద్భుతమైన లొకేషన్లు దొరికాయి. ఆయన చాలా ఎనర్జిటిక్ వ్యక్తి. సినిమాలో ఆయన పాత్ర కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రేక్షకులు ఆ పాత్రను చూసి బాగా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకి పని చేసిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా కోసం ఒక కొత్త లాంగ్వేజ్ మాట్లాడాను. అది మీరు స్క్రీన్ మీద చాలా ఎంజాయ్ చేస్తారు.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380